విలేకరులు కావలెను
ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే ఉదయం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
సంపుటి : 12 సంచిక :239 వెల: 3/-

## మహారాష్ట్రలో ఎడతెరిపిలేని వర్షాలు

**పూణెలో కుప్పకూలిన మూడంతస్థుల భవనం**

ముంబై,జూలై8 ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మహారాష్ట్రను అతలాకుతలం చేస్తున్నాయి. పలు జిల్లాల్లో కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఇదే సమయంలో పుణెలో కూడా భారీ వర్షాల కారణంగా ఓ మూడంతస్తుల భవనం కుప్పకూలి తీవ్ర

➢ మిగతా 2వ పేజిలో..





# దక్షిణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

- హ్యోసంగ్ గ్రూప్ ప్రతినిధులతో లోకేశ్ సమావేశం
- కుప్పంలో ఫుట్‌వేర్ కాంపోనెంట్ తయారీ పరిశ్రమకు ఓకే

అమరావతి,జూలై8 దక్షిణ కొరియా బుసాన్‌లో హ్యోసంగ్ గ్రూప్ ప్రతినిధులతో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఏపీలో హ్యోసంగ్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఆహ్వానం పలికారు. కుప్పంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ కాంపోనెంట్ , మెటీరియల్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని లోకేశ్ సూచించారు. ఏపీలో నెక్స్‌జెన్ అథ్లెటిక్ ఫుట్‌వేర్ ఆర్‌అండ్‌డీ, ఆసియా-పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కుప్పం కేంద్రంగా దక్షిణ భారత సమగ్ర ఫుట్‌వేర్ తయారీ క్లస్టర్‌కు ప్రతిపాదన చేశారు. తిరుపతిలో విడిభాగాల తయారీ, విశాఖపట్నంలో డిజైన్, లాజిస్టిక్స్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఏపీలో టైర్-1, టైర్-2 వెండర్లతో సప్లయర్ మీట్ నిర్వహించాలని హ్యోసంగ్‌కు

➢ మిగతా 2వ పేజిలో..

# మతాల మధ్య చిచ్చు పెట్టే యత్నం

- హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు
- వారికి జగన్ వత్తాసు పలకడం మరీ దారుణం
- మండిపడ్డ మంత్రులు ఆనం, సత్యకుమార్ యాదవ్



అమరావతి, జూలై 8 భారతీయులు, హిందువుల మనోభవాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేస్తున్న వారిని జగన్ సమర్థించడం, చిచ్చు పెట్టేలా చేయడం దారుణమని ఎపి మంత్రులు తీవ్రంగా మండిపడ్డారు. రాజకీయంగా ఉపయోగించుకునేందుకు ఇలాంటి నీచానికి దిగజారుతారా అని ప్రశ్నించారు. ఇలాంటి వారిని

గొడ్డలి పార్టీ సమర్థించడం భారత రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తూ రాజ్యాంగానికి పెడర్థాలు తీసి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. సమాజాన్ని తమవైపు తిప్పుకోవడానికి మత విద్వేషాలు రెచ్చగొడతారా అని మంత్రి ఆనం ప్రశ్నించారు. ఒక వ్యక్తి రావణ్ పేరుతో హిందువుల మనోభవాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తూ పీఠాధిపతులను కూడా విమర్శించే స్థాయికి జగన్ అండ్ కో వెళ్లిపోయారని మండిపడ్డారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించాలని రాజారెడ్డి రాజ్యాంగంలో రాసుకున్నారా? అని ప్రశ్నించారు. సామాన్యుల మనుగడను దెబ్బతీసే ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తున్న జగన్ రెడ్డి వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 19(1ఏ) భావస్వేచ్ఛను ప్రతి ఒక్కరికీ కల్పించినట్లే... మత విశ్వాసాలను, స్వేచ్ఛను పరిరక్షించే హక్కులను రాజ్యాంగం కల్పించిందని మంత్రి ఆనం తెలిపారు. రాజ్యాంగం ఇవ్వని భావ ప్రకటన స్వేచ్ఛ తమకుందని చెప్పుకుంటూ అనేక వర్గాలను,

➢ మిగతా 2వ పేజిలో..

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

- కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు
- ఏకంగా 1,677.12 పాయింట్లు పతనం
- దాదాపు 8.4 లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి


ముంబైజులై 8,జూలై8(ఆర్ఎన్ఎ): పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు దేశీయ స్టాక్ మార్కెట్లను కుదిపేశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో వ్యక్తమైన ఆందోళనల సెగ బుధవారం నాటి ట్రేడింగ్‌లో భారత సూచీలను భారీ నష్టాల్లోకి నెట్టింది. ఉదయం నుంచి ఒడిదుడుకులతో సాగిన మార్కెట్లు, మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా అమ్మకాల ఒత్తిడికి గురై మరింతగా కుప్పకూలాయి.

మార్కెట్ ముగిసే సమయానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1,677.12 పాయింట్లు పతనమై 76,503.60 వద్ద స్థిరపడింది. మరోవైపు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ-50 సైతం 516.65 పాయింట్లు నష్టపోయి 23,882.05 వద్ద ముగిసింది. ఉదయం సెన్సెక్స్ 77,816.45 పాయింట్ల వద్ద, నిఫ్టీ 24,259.55 పాయింట్ల వద్ద లాభనష్టాల మధ్య సాధారణంగానే ప్రారంభమయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 77,851.18 వద్ద, నిఫ్టీ 24,300.00 వద్ద ఈరోజు గరిష్ఠాలను

➢ మిగతా 2వ పేజిలో..

# తప్పుడు కూతలు కూసే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలి

**జోసెఫ్ రావణ్ వ్యాఖ్యలపై మండిపడ్డ విజయసాయి**



అమరావతి,జూలై8 జోసెఫ్ రావణ్ వ్యవహారంపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు మద్దతు ఎవరిస్తున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిద్దరు ఏ సంస్కృతికి వారసులు? అని నిలదీశారు. వారి తండ్రులు, తాతలు ఎవరు మూలాలు ఎక్కడ? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తప్పుగా మాట్లాడినవారికి చట్టం, సమాజం బుద్ధి చెప్పాలని విజయసాయి రెడ్డి హెచ్చరించారు. అలాంటివారికి యావజ్జీవం లేదా

ఉరిశిక్ష వేసినా తప్పులేదని విజయసాయి రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అభ్యంతర వ్యాఖ్యలతో దాడి చేయడం ఫ్యాషన్ అయిపోయిందని విమర్శించారు. మతం మారిన కొన్ని కులాల్లోని కుటుంబాలు.. హిందుత్వంపై విషం చిమ్ముతున్నాయని ధ్వజమెత్తారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌ను వైసీపీ సమర్థించడ మంటే.. దేశంపై చేస్తున్న దాడిగానే పరిగణించాలని అన్నారు. దేశద్రోహ కుట్రలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని విజయసాయి రెడ్డి సూచించారు.

# ఆళ్లగడ్డలో రాజకీయ ఉద్రిక్తత


- టిడిపి, వైకాపా నేతల పరస్పర సవాళ్లు
- అవినీతి నిరూపించాలటూ అహోబిలం చేరుకున్న అఖిలప్రియ
- ఇరువర్గాలను అదుపు చేసిన పోలీసులు

నంద్యాల,జూలై8: నంద్యాల జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ఆళ్లగడ్డలో తెదేపా, వైకాపా నేతల సవాళ్లతో రాజకీయం వేడెక్కింది. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. అహోబిలం క్షేత్రంలో తలనీలాల అంశంపై తెదేపా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ , వైకాపా మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అహోబిలం మఠంలో భూమా అఖిలప్రియ అక్రమాలకు పాల్పడుతున్నారని బ్రిజేంద్రరెడ్డి ఆరోపించారు. దీనిపై భూమా అఖిలప్రియ స్పందిస్తూ.. తాను ఎలాంటి అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. అహోబిలం మఠంలో ఉంటానని.. అక్కడికి వచ్చి తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలన్నారు. ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బ్రిజేంద్రరెడ్డికి అఖిలప్రియ

➢ మిగతా 2వ పేజిలో..

# యూట్యూబ్ చూసి వైన్ తయారీ

- స్వయం ఉపాధికి వృద్ధుడి అక్రమ మార్గం
- ఏడాదిగా ఇంట్లోనే వైన్ తయారీతో ధనార్జన
- దాడిచేసి పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు



హైదరాబాద్,జూలై8 ఇంట్లోనే అక్రమంగా వైన్ తాయరు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. యూట్యూబ్ వేదికగా వైన్ తయారీ నేర్చుకుని, ఇంట్లోనే అక్రమంగా వైన్ తయారు చేస్తున్న ఓ వృద్ధుడి గుట్టును మల్కాజ్‌గిరి డీటీఎఫ్ పోలీసులు రట్టు చేశారు. వృద్ధాప్యంలో స్వయం ఉపాధి మార్గం అన్వేషించే క్రమంలో ఈ అక్రమ దందాకు తెరలేపిన ఆంటోనీ పీటర్ అనే వ్యక్తిని ఎక్సైజ్

➢ మిగతా 2వ పేజిలో..

# కారుణ్య మరణాలకు మార్గం సుగమం

**సుప్రీం మార్గదర్శకాలను ఆమోదించిన ఎపి ప్రభుత్వం**

అమరావతి,జూలై8 చివరి దశలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపిన తాజా మార్గదర్శకాలతో కారుణ్య మరణాలకు సంబంధించిన విధానానికి చట్టబద్ధమైన రూపం లభించింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా తీసుకున్న చర్యగా ప్రభుత్వం పేర్కొంది. కొత్త మార్గదర్శకాల ప్రకారం, కోలుకునే అవకాశం లేని చివరి దశలో ఉన్న రోగుల విషయంలో నిర్దిష్ట నిబంధనలను అనుసరించి వైద్య బృందం, రోగి కుటుంబ సభ్యులు కలిసి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ ప్రక్రియలో చట్టపరమైన నిబంధనలు, వైద్య నిపుణుల అభిప్రాయాలు, రోగి హక్కులు అన్నింటినీ పరిగణనలోకి

➢ మిగతా 2వ పేజిలో..

# నీట్-యూజిసి సోషియాలజీ ప్రశ్నాపత్రం లీక్

**ఎక్స్ వేదికగా రాహుల్ ఆరోపణలు**



న్యూఢిల్లీ,జూలై8: నీట్-యూజీ పరీక్ష వివాదంపై ఇంకా కొనసాగుతుండగానే యూజీసీ-నెట్ సోషియాలజీ ప్రశ్నపత్రంపై మరోసారి లీక్ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా చేసిన ఆరోపణలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. యూజీసీ-నెట్ పరీక్షకు ముందు 100 పేజీల పీడీఎఫ్ ఒకటి బయటకు వచ్చిందని రాహుల్ గాంధీ తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. అందులో సుమారు 90 ప్రశ్నల వరకు ఒరిజినల్ సోషియాలజీ క్వశ్చన్ పేపర్‌లోని ప్రశ్నలతో సరిపోలాయన్నారు. ఈ ప్రశ్నపత్రం బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, ఢిల్లీ, రాజస్థాన్‌లో సుమారు రూ.2.25 లక్షలకు అమ్ముడుపోయిందని ఆయన ఆరోపించారు. ఇదే నెట్‌వర్క్

➢ మిగతా 2వ పేజిలో..

ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం
09.07.2026

## మహారాష్ట్రలో ఎడతెరిపిలేని వర్షాలు

కలకలం రేపింది. మోషి ప్రాంతంలోని పింప్రి-చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్‌లోని మూడు అంతస్తుల కార్యాలయ భవనం ఒక్కసారిగా నేలమట్టమైంది. అధికారుల సమాచారం ప్రకారం, భవనం కూలిన సమయంలో అందులో ఉన్న 15 నుంచి 16 మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకుని ఉండే అవకాశం ఉంది. మధ్యాహ్నం సుమారు 1.45 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఘటనపై వెంటనే సమాచారం అందుకున్న పీసీఎంసీ అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. గాలింపు, సహాయక చర్యల కోసం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను కూడా రంగంలోకి దించారు.

## మతాల మధ్య చిచ్చు పెట్టే యత్నం

మతాలను వేరు చేయాలని జోసఫ్ రావణ్ అనే వ్యక్తి ద్వారా జగనే చేయిస్తున్నారని ఆరోపించారు. మతాలను అగౌరవపరచమని ఏ రాజ్యాంగం చెప్పిందో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై చట్టాలు తన పని తాను చేసుకోవాల్సి ఉందని మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. కులమత విద్వేషాలు పెంచేలా చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. రాజకీయంగా సానుకూల వాతావరణం ఉన్నప్పుడు లబ్ది పొందాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చట్ట పరిధిలో మత విద్వేషాలు రేకెత్తిస్తున్న వారిపై చర్యలు తప్పవన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో మెసేజ్‌లు పంపుతూ విద్వేషాలు రేకిస్తున్నారని ఆరోపించారు. హిందుత్వ మూలాలు దెబ్బతీసేలా కుట్రపూరితంగా జగన్ మాట్లాడారంటూ విరుచుకుపడ్డారు. విద్వేషాలకు ఊతమిచ్చేలా నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. జగన్ హయాంలో మూడు ప్రాంతాలనూ అభివృద్ధి చేయలేదని మంత్రి విమర్శించారు. మావిగన్ అనే అసంబద్ధమైన వాదన తీసుకొచ్చారన్నారు. పొంతన లేకుండా మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల కోసం ప్రత్యేక ఆలోచనలు జరుగుతున్నాయని.. స్థానిక ఎన్నికల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధిపై ముందుకెళతామని చెప్పారు. త్వరలోనే స్థానిక ఎన్నికల్లో ఎవరు.. ఎక్కడ పోటీ చేయాలనే దానిపై పార్టీ అధినాయకత్వాలు నిర్ణయిస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## ఆళ్లగడ్డలో రాజకీయ ఉద్రిక్తత

సవాల్ విసిరారు. లేనిపక్షంలో బ్రిజేంద్రరెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పినట్లుగానే ఎమ్మెల్యే అహోబిలం చేరుకున్నారు. మరోవైపు ఆళ్లగడ్డ నుంచి బ్రిజేంద్రరెడ్డి అహోబిలం వెళ్లేందుకు బయల్దేరగా ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు ఆయన్ను అడ్డుకున్నారు. దీంతో అహోబిలం నుంచి ఆళ్లగడ్డకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బయలుదేరడంతో స్థానికంగా హైటెన్షన్ నెలకొంది. మాజీ ఎమ్మెల్యే గంగుల నాని చేసిన వ్యాఖ్యలు, ఆరోపణల నేపథ్యంలో ఆయన నివాసానికి నేరుగా వెళ్లనున్నట్లు సమాచారం

వెలువడటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాను చేసిన ఆరోపణలను నిరూపించేందుకు గంగుల నాని అహోబిలానికి వెళ్లలేదనే చర్చ జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యే అఖిలప్రియ ఆళ్లగడ్డకు బయలుదేరడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలతో రెండు వర్గాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరే అవకాశం ఉండటంతో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. గంగుల నాని ఇంటి వద్దకు చేరుకునే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. గంగుల నాని నివాసం పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసి, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డకు వస్తున్నారనే సమాచారం రావడంతో ఆమె అనుచరులు, గంగుల నాని వర్గీయులు అప్రమత్తమయ్యారు. దీంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ట్రాఫిక్ నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ రాజకీయ పరిణామాలపై స్థానిక ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. అఖిలప్రియ, గంగుల నాని మధ్య నెలకొన్న ఈ తాజా పరిణామాలు నంద్యాల జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని పోలీసులు చెబుతున్నప్పటికీ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు కొనసాగుతున్నాయి. అఖిలప్రియ తదుపరి చర్యలు, గంగుల నాని స్పందనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## సిఎం రేవంత్‌తో కెనడా బృందం భేటీ

**తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి**

హైదరాబాద్,జూలై8: కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కెనడా ప్రతినిధులతో సీఎం కీలక చర్చలు జరిపారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు. హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరారు సీఎం. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ-క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణపై కెనడా కంపెనీల విశ్వాసం పెరుగుతోందని సీఎం రేవంత్, క్రిస్ కూటర్ తెలిపారు. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణను హైకమిషనర్ ప్రశంసించారు. ఇంధనం, పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ త్వరలో తెలంగాణకు రానుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డిని అంతర్జాతీయ ప్రతినిధులు కలిశారు. నిలి గిల్బర్ట్, మహేశ్ కొండూరు అమిత్ మెహ్రా ,దిలెక్ , థామస్ ఫ్రోలిక్, సెంథిల్ తొండమాన్, సీఎంని కలిసిన వారిలో ఉన్నారు.

# దక్షిణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

ఆహ్వానం పలికారు. కుప్పంలో రూ.900 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ నాన్ - లెదర్ ఫుట్‌వేర్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు హ్వాసంగ్ ప్రతినిధులు తెలిపారు. ఏడాదికి 2 కోట్ల జతల స్పోర్ట్స్ షూల తయారీ లక్ష్యంగా హ్వాసంగ్ ప్లాంట్ ఏర్పాటు చేయనుందని ప్రతినిధులు వివరించారు. అడిడాస్ సహా గ్లోబల్ బ్రాండ్లకు క్షఇఓ సరఫరాదారుగా హ్వాసంగ్ ఉండనుందని వెల్లడించారు. తొలి దశలో ఎగుమతులు.. ఆపై దేశీయ మార్కెట్‌పై దృష్టి సారించినట్లు చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని హ్వాసంగ్ ప్రతినిధులు తెలిపారు. అలాగే బుసాన్‌లోని షూఆల్స్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ ఫ్యాక్టరీని మంత్రి లోకేశ్ సందర్శించారు. అధునాతన టెక్నాలజీతో బూట్ల తయారీ పక్రియను పరిశీలించారు. మెడికల్ మాగ్నెటిక్ జనరేటర్లు, స్మార్ట్ చిప్‌లతో తయారయ్యే షూస్‌పై ఆసక్తి కనపరించారు. పాదాల ఆరోగ్యానికి ప్రత్యేక వైబ్రేషన్ చిప్ టెక్నాలజీని లోకేశ్ పరిశీలించారు. రక్తప్రసరణ మెరుగుదల, కండరాల అలసట తగ్గించే స్మార్ట్ ఫుట్‌వేర్ తయారీ గురించి ఆయన తెలుసుకున్నారు. 'పాదరక్షలు, షూ లేసులు, మెటల్ హార్డ్‌వేర్, అనుబంధ పరికరాల తయారీలో పేరెన్నికగన్న బూ యంగ్ గ్రూప్ సీఈవో , ప్రెసిడెంట్ డైరెక్టర్ ర్యాన్ కాంగ్, బిజినెస్ స్ట్రాటజీ ,ప్లానింగ్ మేనేజర్ మిల్లీ రిచర్డ్‌సన్‌లతో బుసాన్‌లో సమావేశ మయ్యాను. ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ గ్రూప్ పాదరక్షలు, విడిభాగాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను. సింగిల్ విండో విధానంలో అనుమతులతోపాటు రాష్ట్రంలో ప్రధాన పారిశ్రామిక జోన్లలో కంపెనీ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కనెక్టివిటీ సిద్ధంగా ఉన్నాయని వివరించాను' అని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# యూట్యూబ్ చూసి వైన్ తయారీ

అధికారులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న మల్కాజ్‌గిరి డీటీఎఫ్ సీఐ భరత్ కుమార్, ఎస్సై శ్రీనివాసరెడ్డి, సిబ్బంది కలిసి ఉమ్మడిగా ఈ దాడులు నిర్వహించారు. నిందితుడు ఆంటోనీ పీటర్ గత ఏడాది కాలంగా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఏడు రకాల ఫ్లేవర్లలో వైన్ తయారు చేస్తూ, 750 ఎంఎల్ బాటిల్‌ను రూ. 300 చొప్పున విక్రయిస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నట్లు డీటీఎఫ్ సీఐ వెల్లడించారు. గ్రేప్స్ (ద్రాక్ష), పైనాపిల్, జామ, మోసంబి, సపోటా, బనానాలతో పాటు ఆఖరికి తమలపాకు ఫ్లేవర్‌తో కూడా ఇతడు వైన్ తయారు చేస్తుండటం గమనార్హం. వివిధ రకాల పండ్లను దాదాపు 15 రోజుల పాటు సహజ సిద్ధంగా ఫార్మెంటింగ్ (పులియబెట్టడం) చేసి.. ఆ రసంలో పంచదార, గోధుమలు కలిపి వడకట్టి వైన్‌గా మారుస్తున్నాడు. పండ్లను 15 రోజుల పాటు పులియబెట్టడం వల్ల ఆ రసంతో పాటు సహజంగానే అందులో ఆల్కహాల్ శాతం కూడా వస్తుందని అధికారులు తెలిపారు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా ల్యాబ్ పరీక్షలు లేకుండా తయారు చేసిన వైన్‌ను నిందితుడు నేరేడ్‌మెట్, సికింద్రాబాద్, కాప్రా పరిసర ప్రాంతాల్లోని కస్టమర్లకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ ఆకస్మిక దాడిలో అధికారులు నిందితుడి వద్ద నుంచి సుమారు 377.7 లీటర్ల వైన్‌ను, దాన్ని ప్యాక్ చేయడానికి సిద్ధంగా ఉంచిన 502 ఖాళీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఈ అక్రమ వైన్ నిల్వల విలువ మార్కెట్లో సుమారు రూ. 1.50 లక్షల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఎక్సైజ్ శాఖ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఈ వైన్ తయారీ వ్యవహారాన్ని చాకచక్యంగా ఛేదించిన డీటీఎఫ్ బృందాన్ని మల్కాజ్‌గిరి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ప్రణవి, ఈఎస్ బి. హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్వాధీనం చేసుకున్న వైన్ నిల్వలతో పాటు నిందితుడు ఆంటోనీ పీటర్‌ను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కాప్రా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

## కారుణ్య మరణాలకు మార్గం సుగమం

తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఇలాంటి అంశాల్లో వైద్యులు, కుటుంబ సభ్యులు చట్టపరమైన సందిగ్ధ పరిస్థితులను ఎదుర్కొనేవారు. తాజా మార్గదర్శకాలతో నిర్ణయ పక్రియకు స్పష్టత రావడంతో పాటు, చట్టబద్ధమైన రక్షణ కూడా లభించనుంది. దీనివల్ల వైద్య సేవల నిర్వహణలో పారదర్శకత పెరగడంతో పాటు అవసరంలేని న్యాయపరమైన ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకు స్పందించే అవకాశాలు లేని రోగుల కుటుంబాలకు ఈ నిర్ణయం కొంత ఊరటనిచ్చే అవకాశముంది. అయితే ప్రతి కేసును నిర్దేశిత నిబంధనల ప్రకారం పరిశీలించి మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలుతో ఆంధ్రప్రదేశ్‌లో కారుణ్య మరణాలపై స్పష్టమైన విధానం అమల్లోకి రానుంది.

## నీట్-యూజిసి సోషియాలజీ ప్రశ్నాపత్రం లీక్

సీఎస్ఐఆర్-నెట్, హెచ్‌టీఈటీ, ఏడీఏ వంటి పరీక్షల ప్రశ్నపత్రాలను కూడా సరఫరా చేస్తోందనీ రాహుల్ పేర్కొన్నారు. గత జూన్ 30న జరిగిన ఈ ప్రశ్నపత్రం పరీక్షకు ముందే లీకైందని వచ్చిన మీడియా కథనాలనూ ప్రస్తావించారు రాహుల్. కాగా.. రోహ్‌తక్(హరియాణా)లో ఇద్దరు విద్యార్థి నాయకులు ఓ వీడియోనూ పోస్ట్ చేస్తూ.. పరీక్షకు ముందే బోధించిన 2 ప్రశ్నపత్రాల సెట్లలో ఒకటి అసలు దానితో సరిపోలుతోందని పేర్కొన్నారు. కాగా.. ఈ పరీక్షకు హాజరైన పలువురు అభ్యర్థులు ప్రశ్నపత్రంలో అనేక అక్షర, వ్యాకరణ దోషాలు సహా క్లారిటీలేని ప్రశ్నలున్నాయనే వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించి కొందరు పలు ఉదాహరణలను కూడా సోషల్ మీడియాలో పంచుకున్నారు. ముఖ్యమైన సామాజిక శాస్త్రవేత్తల పేర్లను తప్పుగా ముద్రించడం సహా సంబంధంలేని ప్రశ్నలను అడిగారని వారు పేర్కొన్నారు. మొత్తం 150 ప్రశ్నల్లో కనీసం 67 ప్రశ్నలు గతంలో నిర్వహించిన 2024 పరీక్షలో వచ్చిన వాటితో పోలి ఉన్నాయని, కనీసం బహుళైచ్ఛిక ప్రశ్నల సమాధానాల క్రమమూ మారలేదని ఆరోపించారు. అయితే.. ఈ ఆరోపణలపై జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందనా రాలేదు.

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

తాకాయి. అయితే మధ్యాహ్నం 1:00 గంట దాటిన తర్వాత పశ్చిమాసియా నుంచి వచ్చిన ప్రతికూల వార్తలతో మార్కెట్లు నిలువునా కుప్పకూలాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ ఒకానొక దశలో 76,259.03 పాయింట్ల కనిష్టానికి, నిఫ్టీ 23,805.20 పాయింట్ల కనిష్టానికి పడిపోయి ఇన్వెస్టర్లలో వణుకు పుట్టించాయి. అమెరికా-ఇరాన్ మధ్య దాడులు,

ప్రతిదాడుల నేపథ్యంలో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొనడం ప్రపంచవ్యాప్త మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ సరఫరాకు ఆటంకం కలుగుతుందనే భయాలతో చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇది భారత్ లాంటి దిగుమతులపై ఆధారపడే దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తమైంది. మార్కెట్లలో అనిశ్చితి నెలకొనడంతో విదేశీ, స్వదేశీ ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకోకుండా షేర్లను విక్రయించి నగదును సురక్షితమైన బంగారం వైపు మళ్లించేందుకు మొగ్గు చూపారు. బుధవారం ముగిసిన ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్, మెటల్, రియల్ ఎస్టేట్ రంగాల షేర్లు భారీగా నష్టపోయాయి. మార్కెట్లు ఒకే రోజు ఈ స్థాయిలో పతనం కావడంతో ఇన్వెస్టర్ల దాదాపు 8.4 లక్షల కోట్ల రూపాయల సంపద కరిగిపోయింది. సెన్సెక్స్, నిఫ్టీ 2శాతం పైగా పడిపోవడంతో రూ. 8.4 లక్షల కోట్ల నష్టం వాటిల్లి ఇండియా విక్స్ 25 పెరిగిపోయింది. ఒకే సెషన్‌లో పెట్టుబడిదారుల సంపద సుమారు రూ. 8.40 లక్షల కోట్లు క్షీణించింది. గత సెషన్‌లోని రూ. 480.20 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్, ఈ సెషన్‌లో రూ. 471.80 లక్షల కోట్లకు పడిపోయింది. ఫలితంగా సెషన్ సమయంలో అస్థిరత తీవ్రంగా పెరిగింది. ఇండియా విక్స్ 24.86 శాతం పెరిగి 14.54కు చేరింది. ఇది పెట్టుబడిదారులలో పెరిగిన ఆందోళనను సూచిస్తోంది.ఇవాళ మార్కెట్ అంతటా కూడా అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఎన్‌ఎస్ఈలో 2,525 స్టాక్‌లు క్షీణించగా, 694 పురోగమించాయి. 86 స్టాక్‌లు యథాతథంగా ఉన్నాయి. దీంతో, అన్ని ప్రధాన రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ 2.72 శాతం, నిఫ్టీ కెమికల్స్ 2.67 శాతం, నిఫ్టీ సిమెంట్ 2.57 శాతం, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ 2.52 శాతం, నిఫ్టీ బ్యాంక్ 2.51 శాతం, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 2.49 శాతం, నిఫ్టీ ÷నాన్షియల్ సర్వీసెస్ 2.45 శాతం, నిఫ్టీ మీడియా 2.31 శాతం, నిఫ్టీ ఆటో, నిఫ్టీ ఆయిల్ / గ్యాస్ ఒక్కొక్కటి 2.23 శాతం చొప్పున నష్టపోయాయి. సెన్సెక్స్ స్టాక్‌లలో, ఇండిగో 5 శాతం పడిపోయింది. దాని తర్వాత మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలివర్, బజాజ్ ÷నాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మహీంద్రా / మహీంద్రా, ఐటీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ / టూబ్రో, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, భారతి ఎయిర్‌టెల్ ఉన్నాయి. అయితే, సెన్సెక్స్‌లో ట్రెంట్ అతి తక్కువగా ప్రభావితమైన స్టాక్‌గా నిలవడం విశేషం. ఇది 0.20 శాతం స్వల్పంగా తగ్గింది.

## గోద్రేజ్ ఆధ్వర్యంలో సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్

**ఖమ్మం జిల్లాలో ఏర్పాటుపై సీఎంతో చర్చలు**

**రేవంత్‌తో భేటీ అయిన గోద్రేజ్ ప్రతినిధులు**



హైదరాబాద్,జూలై8 తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానుంది. కమ్మం జిల్లాలో ఏర్పాటు కానున్న దీనిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్( కార్పొరేట్ వ్యవహారాలు) రాకేశ్‌స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి బుధవారం కలిశారు. గోద్రేజ్ ఆగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపైన సీఎం చర్చించారు. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, ఆర్ అండ్ డీ కేంద్రం, సీడ్ గా÷-డ్గ÷న్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమిని గోద్రేజ్ ఆగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. సీడ్ గా÷-డ్గ÷న్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్నిఈ సంస్థ కోరింది. ప్రాసెసింగ్ మిల్ కోసం రోడ్డును విస్తరించాలని ముఖ్యమంత్రిని ఈ సంస్థ ప్రతినిధులు కోరారు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## తుంగతుర్తి కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు

**మండలాధ్యక్షుల నియామకంపై వ్యతిరేకత**

**పరస్పరం దాడులు చేసుకున్న ఎమ్మెల్యే, వ్యతిరేక వర్గాలు**

సూర్యాపేట,జూలై8: జిల్లా కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ వివాదాలు ఒక్కసారిగా బహిర్గతమయ్యాయి. అర్వపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణ ఉద్రిక్తతకు దారి తీసింది. ఛలో గాంధీభవన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీలోని అసంతృప్తి నేతలు పిలుపునిచ్చారు. దీంతో వారిని ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుకున్నారు. ఇరు వర్గాలు రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్నారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపుచేసేందుకు ఇరువర్గాలపై లాఠీఛార్జి చేశారు. సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో ఇటీవల ప్రకటించిన తొమ్మిది మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను మార్చాలంటూ ఎమ్మెల్యే అసంతృప్తి వర్గం నేతలు బుధవారం ఛలో గాంధీభవన్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో అర్వపల్లి చౌరస్తాకు వారి వాహనాలు చేరుకోగానే ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలతో దాడులకు దిగారు. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ దాడుల్లో రెండు కార్ల అద్దాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వారందరినీ చెదరగొట్టినప్పటికీ మరోసారి రాళ్లు, కర్రలతో దాడులు చేసుకుంటూ ఘర్షణ వాతావరణం సృష్టించారు.

### గోకవరంలో ఘనంగా దివంగత నేత

# డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





గోకవరం మెట్రో ఉదయం జూలై 8
మండల కేంద్రమైన గోకవరం పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం తనయులు ఉభయగోదావరి జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ పాల్గొని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీ,బాలింతలు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట శ్రీరాంజీ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖంలో చెరగని చిరునవ్వు, నడకలో తెలుగుదనం ఉట్టి పడే రాజసం, పేదల గుండెల్లో ఎప్పటికీ జరగని జ్ఞాపకం మన అభివృద్ధి ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజా సంక్షేమ పాలనకు సరికొత్త భాష్యం చెప్పిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయ చేసిన అభివృద్ధి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందని తెలిపారు. లక్షలాది మంది ప్రాణాలు కాపాడిన ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనికొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి చినబాబు, సుంకర రమణ, పాటి రాంబాబు, అక్షింతల రాజా, నరాల శెట్టి నరసయ్య, మడికి మైనర్ బాబు,నున్నం రాంబాబు, రౌతు జోగేశ్వరరావు, అంబటి అబ్రహం, బిజ్జి రాజు, జాజుల ప్రసాద్, కూరాకుల సుమంగళి, బాడితబోయిన చిన్న, మచ్చ మురళి, మత్తి రాజేశ్వరి, జాలెం రాము, దంగేటి వెంకటరత్నం, అడబాల అబ్బులు, తొట్ట సత్యనారాయణ, కాటమస్వామి, నందూరి బుజ్జి, బొర్రా శేఖర్, షేక్ నాగూర్ వల్లి బాబా, దివానం తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ రాజశేఖర్ రెడ్డి....

- **మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న నిజాంపట్నం మండల పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ రాంబాబు..**

నిజాంపట్నం:-జులై 8, (ఉదయం ప్రతినిధి):
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నిజాంపట్నం వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ.జయంతి సందర్భంగా రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పిట్ట నాగ మోహనకృష్ణ ఆధ్వర్యంలో ఆఅడవుల దివి, కూచినపూడి, నిజాంపట్నం లో మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి కేక్ కట్ చేసి ఆయన ఆశయాలను కొనసాగించడమే మన అందరి బాధ్యత అని ఈ సందర్భంగా తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పని, మనము తిప్పని నాయకత్వానికి నిలువెత్తు రూపం వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. పేదల సంక్షేమం, ఆరోగ్యశ్రీ, 108 వంటి పథకాలతో ఆయన కోట్లాదిమంది గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బోర్ర వెంకటసుబ్బయ్య, ఎస్సీ సెల్ రేపల్లె నియోజకవర్గం అధ్యక్షులు బెజవాడ జోసెఫ్, అబ్దుల్ అజీం బేగ్, మండల మహిళా అధ్యక్షురాలు పరిశ శ్రీలక్ష్మి, రేపల్లె నియోజకవర్గం అంగనవాడి విభాగం అధ్యక్షురాలు అనంతలక్ష్మి, గ్రామ పార్టీ అధ్యక్షులు బేతపూడి రామారావు, కాసాని హరిబాబు, షేక్ సుభాని, అర్జున్ రావు, శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు శివకుమార్, అశోక్, స్వామి, సాయిబాబు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..





# పంటలపై ఎల్, ని, ఓ ప్రభావం

- **మండల వ్యవసాయ అధికారిని ఆధ్వర్యంలో ఆత్మ శిక్షణ తరగతులు**

మెట్రో ఉదయం.తర్లుపాడు. జులై 8
రైతు సోదరులు సాగు చేసుకుంటున్న పంటలపై ఎల్ ని ఓ ప్రభావం గురించి మండల వ్యవసాయాధికారిని పి జోష్నాదేవి ఆధ్వర్యంలో మండలంలోని సూరేపల్లి గ్రామంలో రెండవ రోజు రైతు సోదరులకు ఆత్మ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని పి జోష్నాదేవితో పాటు సంబంధిత అధికారులు సంయుక్తంగా మాట్లాడుతూ పసిఫిక్ మహా సముద్రంలో ఏర్పడిన అల్పపీడన వాతావరణ ప్రభావ పరిస్థితుల దృష్ట్యా వేడి సెగతో కూడిన గాలులు సముద్రంపై పుష్కలంగా వీస్తుండడం వలన ఎల్ ని ఓ ఏర్పడుతుందన్నారు. దీనివల్ల తక్కువ వర్షాలు కురుస్తాయని, దీనివలన పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గుతుందన్నారు. దీంతో భూగర్భజలాలు అడుగంటి పోయే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. రైతులు ఎల్ని ఓ ప్రభావం నుండి తట్టుకోవాలంటే తక్కువ నీటితో తక్కువకాలంలో అధిక దిగుబడులు ఇచ్చే చిరుధాన్యాలను సాగు చేసుకునేందుకు రైతులు మొగ్గు చూపి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేసుకోవాలని ఆమెకోరింది. తక్కువ వర్షపాతంలో మొలకెత్తడానికి విత్తన గుళికలు తయారు చేసుకుని భూమిని సాగు చేసుకున్న సమయంలో భూమిలో వేదజల్లాలన్నారు. అంతేగాక వ్యవసాయ అధికారిని వివిధ అంశాలపె రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులందరికీ ధ్రువపత్రాలను అందజేశారు. అంతేకాక గుళికలుతయారు చేసే పద్ధతిని ప్రయోగపరకంగా రైతులకు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం దివ్యభారతి, ఏపీసీఎన్ఎఫ్, సిబ్బంది, మరి యుసీతానగరం గ్రామ వ్యవసాయ సహాయకులు జిలాని, రైతుసోదరులు పాల్గొన్నారు.





# జగ్గంపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు కావాలి

- **కమిషనర్ కృష్ణ తేజకు వినతి అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



అమరావతి జులై 8
అమరావతి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బుధవారం కలిసారు. జగ్గంపేట నియోజకవర్గంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, పారిశుధ్యం, గ్రామీణ రహదారుల అభివృద్ధికి తక్షణమే నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... గ్రామాల్లో రోడ్ల దుస్థితి, తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, వీధి దీపాలు, సామాజిక భవనాల కొరత ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిద్దేందుకు ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని కోరారు. జగ్గంపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. కమిషనర్ కృష్ణ తేజ సానుకూలంగా స్పందించి, జగ్గంపేట నియోజకవర్గ అవసరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు.

## జననేత వైయస్సార్ 77వ జయంతి వేడుకలు...



మెట్రో ఉదయం.తర్లుపాడు. జులై 8.
మండల కేంద్రం అయిన బస్టాండ్ సెంటర్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా వై ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి పంపిణి చేసారు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో వై ఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమం గురించి తెలియజేసారు ఈ కార్యక్రమంలో వైసిపీ రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి దూదేకుల పెద్ద మస్తాన్, మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, కోప్షన్ అక్బర్ వలి,గ్రామపార్టీ అధ్యక్షులు కొలగట్ల వెంకటేశ్వర రెడ్డి,మాజీ సర్పంచ్ పల్లెపోగు వరాలు కార్యకర్తలు పాల్గొన్నారు


## గౌరవపూర్వకంగా ఎస్సైని కలిసిన మండల టిడిపి నాయకులు చిరు సత్కారం



మెట్రో ఉదయం. తర్లుపాడు. జులై 8
ఇటీవల తర్లుపాడు మండల నూతన ఎస్సైగా విధుల్లో చేరిన సిహెచ్ శివ బసవరాజును మండలంలోని సీనియర్, జూనియర్, నాయకులు గౌరవ పూర్వకంగా కలిసిపరిచయంచే సుకున్నారు. ఈ సందర్భంగా ఉభయ నాయకులు సంయుక్తంగా కలిసి ఎస్సై బసవ రాజుకు పూలమాలలు వేసి దుశ్యాలువలతో చిరు సత్కారం చేశారు. ఎస్సై సిహెచ్ శివ బసవరాజును కలిసిన వారిలో మండల టిడిపి సీనియర్ నాయకుడు మండల మాజీ కన్వీనర్, ప్రస్తుతం ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, రాష్ట్రకమ్మ సామాజిక సంఘం సంక్షేమ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ నూతలగోపీనాథ్, చౌదరి, మండల మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాసు, మండల టిడిపి మాజీ కన్వీనర్, వేశపోగులజాన్, మండల టిడిపి యూత్నా యకుడు మేకల వెంకటనారాయణ, కాలంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, కోలగట్ల కాశీశ్వరరెడ్డి, ఉడుముల రామిరెడ్డి, గ్రామ కమిటీఅధ్యక్షులు గవతకట్ల సుబ్బయ్య, ఈర్ల పెద్దకాశయ్య, ఎస్కే చిన్న ఖాసీంవలి, ఎస్ కే భాష, వవెన్నా వెంకటరెడ్డి, ఆరికట్ల వెంకటేశ్వర రెడ్డి మాజీ సర్పంచ్, కుందురు సత్యంరెడ్డి, కుందురు చిన్నకాశిరెడ్డి, ఆర్, నాగతిరుపతయ్య, నందం లక్ష్మయ్య, కోలగట్ల నారాయణరెడ్డి, సానికొమ్ము కోటిరెడ్డి, ఈదర రమణారెడ్డి, గోశ పాతల దాసు, భూదాల దానం, చింతలపూడి నాగరాజు, పల్లెబోయిన కేశవులు, పిన్నిక ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# యల్లమిల్లిలో ఎస్ఐఆర్ ఓటర్ సర్వే వేగం పెంచిన టిడిపి

- **14 గడువులోపు 100% నమోదు లక్ష్యం**




కాకినాడ జిల్లా గండేపల్లి జులై 8: మెట్రో ఉదయం ప్రతినిధి
గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలో ఎస్ ఐ ఆర్ ఓటర్ లిస్ట్ సర్వే ముమ్మరంగా జరుగుతోంది. టిడిపి గ్రామ అధ్యక్షులుసుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో బిఎల్వోలు, బిఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ఓటర్ నమోదు, ధృవీకరణ ప్రక్రియ చేపట్టారు.

### హైలెట్స్

బూత్ 100: 77% పూర్తి , బూత్ 101: 82% పూర్తి, బూత్ 102: 72% పూర్తి, గ్రామ మొత్తం: ఇప్పటికే 75% నమోదు పూర్తి, మిగిలింది: 25% పని, ఒక వారంలో పూర్తి చేయాలని లక్ష్యం, గడువు ఆఖరి తేదీ: జూలై 14

### ప్రధాన అంశాలు

1. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు యల్లమిల్లిలో ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. 2. గ్రామ టిడిపి క్యాడర్, బిఎల్వోలు, బిఎల్ఏలు కలిసి రోజూ ఫీల్డ్‌లో తిరుగుతూ ప్రతి ఇంటిని కవర్ చేస్తున్నారు. 3. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, సవరణలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. 4. జూలై 14లోపు నూటికి నూరు శాతం ఓటర్ నమోదు పూర్తి చేయడమే టార్గెట్. ఈ సందర్భంగా సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ముఖ్యం. మిగిలిన 25% పనిని వారం రోజుల్లో పూర్తి చేసి యల్లమిల్లిని 100% ఓటర్ నమోదు గ్రామంగా నిలబెడతాం. ఎవరి పేరు విడిచిపెట్టకుండా అందరి ఓట్లు నమోదయ్యేలా చూస్తాం" అని తెలిపారు. గ్రామంలో ఇంకా నమోదు చేసుకోని వారు వెంటనే బిఎల్వోలను సంప్రదించి జూలై 14లోపు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దిపూడి వీర వెంకట సత్యనారాయణ, దేవిశెట్టి బాబ్జి బిఎల్వోలు బిఎల్ఏ లు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## లక్కీ స్కీమ్ పేరుతో రూ.80 లక్షల మోసం.. కేటుగాడి అరెస్ట్



మెట్రో ఉదయం, పలాస, జూలై 8: లక్కీ స్కీమ్ పేరుతో ప్రజలను నమ్మించి సుమారు రూ.80 లక్షల మేర డిపాజిట్లు వసూలు చేసి పరారైన వ్యక్తిని కాశీబుగ్గ పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విస్తృత దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, నిందితుడు మార్చి 2023లో 'కారుణ్య మొబైల్ లక్కీ స్కీమ్' పేరుతో ఒక పథకాన్ని ప్రారంభించాడు. ఈ పథకంలో సుమారు 200 మంది సభ్యులను చేర్చుకుని, వారి నుంచి ప్రతి నెలా రూ.700 చొప్పున నగదు వసూలు చేశాడు. పథకం గడువు పూర్తయిన తర్వాత సభ్యులకు మెచ్యూరిటీ మొత్తాన్ని చెల్లిస్తామని హామీ ఇచ్చి నమ్మించాడు. అయితే 2026 మే నెలలో పథకం గడువు ముగిసినప్పటికీ సభ్యులకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇవ్వకుండా కార్యాలయాన్ని మూసివేసి, మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారైనట్లు పోలీసులు తెలిపారు. దీంతో మోసపోయిన బాధితులు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తమ నుంచి మొత్తం సుమారు రూ.80 లక్షల మేర వసూలు చేసి మోసం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. నిందితుడి ఆచూకీ గుర్తించి అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. కేసుకు సంబంధించి మరికొన్ని అంశాలపై విచారణ కొనసాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులు కీలక సూచనలు చేశారు. అధిక లాభాలు వస్తాయని చెప్పే లక్కీ స్కీమ్‌లు, అనధికారిక చిట్టీలు, నియంత్రణ లేని డిపాజిట్ పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సంస్థలోనైనా పెట్టుబడి పెట్టే ముందు ప్రభుత్వ అనుమతులు, చట్టబద్ధమైన నమోదు, సంబంధిత లైసెన్సులు ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. అనుమతులు లేకుండా డిపాజిట్ పథకాలు నిర్వహిస్తూ ప్రజలను మోసం చేసే వారిపై చీటింగ్ కేసులతో పాటు బడ్స్ చట్టం (Banning of Unregulated Deposit Schemes Act -- BUDS Act) కింద కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## మల్లేపల్లిలో ఓటర్ నమోదు ముమ్మరం

- **14తో గడువు - "ఓటే ప్రజాస్వామ్యానికి ఆయుధం"... జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహ**



కాకినాడ జిల్లాగండేపల్లి, కాకినాడ జిల్లా, జూలై 8: మెట్రో ఉదయం ప్రతినిధి

ఓటర్ నమోదుకు చివరి తేదీ జూలై 14. సమయం తక్కువగా ఉండడంతో మల్లేపల్లి గ్రామంలో టిడిపి–జనసేన కూటమి నాయకులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహ, టిడిపి సీనియర్ నాయకులు కాటేపల్లి భద్ర రావు ఆధ్వర్యంలో బిఎల్ఓలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఓటు నమోదు చేయిస్తున్నారు. రామకుర్తి నరసింహ మాట్లాడుతూ:

1. ఓటే శక్తి – "ఓటు అనేది ప్రతి పౌరుడి హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఓటు ద్వారానే వస్తుంది." 2. భవిష్యత్ కోసం – "మీ పిల్లల భవిష్యత్, గ్రామ అభివృద్ధి, రోడ్లు, నీళ్లు, విద్య అన్నీ ఓటు మీదే ఆధారపడి ఉంటాయి. అందుకే ఒక్క ఓటు కూడా వృధా కాకూడదు." 3. యువతకు పిలుపు – "18 ఏళ్లు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలి. దేశ నిర్మాణంలో మీ భాగస్వామ్యం ఉండాలి." 4. చివరి అవకాశం – "జూలై 14తో గడువు ముగుస్తుంది. తర్వాత అవకాశం ఉండదు. ఈరోజే మీ పేరు లిస్టులో ఉందో లేదో చెక్ చేసుకోండి." కాటేపల్లి భద్ర రావు మాట్లాడుతూ:

"టిడిపి–జనసేన కూటమి ప్రజా ప్రభుత్వం కోసం పని చేస్తుంది. ఆ లక్ష్యానికి ప్రతి ఒక్కరి ఓటు అవసరం. ఎవరి పేరు మిస్ కాకుండా నమోదు చేయించుకోండి." ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోసిగిలో ఘనంగా రాజన్న 77వ జయంతి వేడుకలు



కోసిగి మండలం(మెట్రో ఉదయం)ప్రతినిధి.

ఆరోగ్య శ్రీ సృష్టికర్త,పేదల గుండెల్లో నిలిచిన చిరస్మరణీయుడు, 108, జలయజ్ఞ ప్రదాత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి పి మురళీమోహన్ రెడ్డి కొనియాడారు. బుధవారం డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి గారి 77వ జయంతి సందర్భంగా కోసిగిలోని వైయస్ఆర్ సర్కిల్ నందు మహానీయుడు రాజన్న విగ్రహానికి నాయకులు, కార్యకర్తల మధ్యన మురళీ మోహన్ రెడ్డి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసిన అనంతరం ఆయన పేదలకు, విద్యార్థులకు, రైతులకు కోసం ప్రత్యేకంగా పథకాలు అమలు చేసి, పకృతి రూపంలో రాజశేఖర రెడ్డిని మన మధ్య నుండి దూరం చేయడం జరిగిందని, మనిషి భౌతికంగా లేకున్న అందరి గుండెల్లో చిరునవ్వు చిందిస్తూ నిలచారని కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మురళీ మోహన్ రెడ్డి రాజన్న పుట్టిన రోజు సందర్భంగా అందరి మద్యన బర్త్ డే కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కరువు రాక్షసి ఎల్‌నినో ఖరీఫ్‌ను కాటేయనున్నదా?

- **ఎల్నినో ప్రభావంతో వర్షాలు తగ్గుముఖం పట్టనున్నాయా?**
- **వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం?**
- **అసలు ఎల్ నినో అంటే ఏమిటో !**

నక్కపల్లి,పాయకరావుపేట జూలై 8:



ఈ ఏడాది తలెత్తిన కరువు రాక్షసి ఎల్ నినో షాక్ తాజా ఖరీఫ్ సీజన్ పై పడనున్నట్లు తెలుస్తోంది.తాజాగా ప్రభావితమవుతున్న ఎల్ నినో ప్రభావంఒక ప్రాంతాన్నే కాకుండా ఏకంగా దేశ వ్యవసాయ రంగంపైనే పడనున్నట్లు వాతావరణ, వ్యవసాయ శాస్త్రవేత్తల ముందస్తు సంకేతాలను బట్టి తెలుస్తోంది. దీని ప్రభావంతో ఈ జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ లో వేలాది ఎకరాల్లో పంటలు ప్రశ్నార్థకం కానున్నాయి.కేవలం వర్షాధారం మీదే ఆధారపడి సేద్యం జరిగే పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 4 మండలాల్లో 25862.5 ఎకరాల సాధారణ విస్తీర్ణం వరి సాగు సహా సుమారు మరో 50 వేల ఎకరాల్లో మెట్ట పంటలు (అపరాలు), జీడి, మామిడి తదితర పండ్ల తోటలు సహా పామాయిల్, సరుగుడు,యూక్లిప్టస్ తదితర దీర్ఘ కాలిక పంటలపై తీవ్ర ప్రభావం పడనున్నట్లు వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ అనుభవాలను వ్యక్తీకరిస్తున్నారు.ఖరీఫ్ సీజన్ (1.6.2026 నుంచి 30.9.26) ఆరంభమై 5 వారాలు గడుస్తున్నా, నేటికీ చినుకు రాలక చుక్క నీరు లేక వ్యవసాయ సాగుకు నోచుకోక ఈ ప్రాంతం రైతన్నలు తీవ్ర మనోవేదనతో కొట్టుమిట్టాడుతున్నారు.చల్లని వాతావరణంపై వేడి ప్రభావం చూపే అతి భయంకరమైన ఎల్ నినో కరువు రాక్షసి గురించి మరింత లోతుగా తెలుసుకుందాం.

### అసలు ఎల్నినో అంటే ఏమిటి?

ఎల్నినో అనేది స్పానిష్ మాట.అంటే'చిన్న పిల్లవాడు'అని అర్థం.కాని ఈ చిన్న పిల్లవాడు తెచ్చేది రాక్షస కరువు. అందుకే ఎల్ నినో అంటే కరువు రాక్షసుడు.400 ఏళ్ల క్రితం పెరూ,ఈక్వడార్ దేశాల్లో సముద్రం ఒడ్డున ఉండే జాలర్లు ఒక విషయం గమనించారు.ఒక్కో సంవత్సరం డిసెంబర్ నెలలో అంటే క్రిస్మస్ టైంకి సముద్రం నీళ్లు ఒక్కసారిగా వేడెక్కి పోయేవి.అలా వేడెక్కితే చేపలు దొరకవు.సముద్రం ఒక చిన్న పిల్లవాడిలా చేసే




ఈ అల్లరిని ముద్దుగా 'ఎల్ నినో ' అన్నారు. డిసెంబర్ కు ముందు ఇలా జరుగుతుంది కాబట్టి డిసెంబర్ లో జీసెస్ పుట్టినరోజు కాబట్టి 'బేబీ జీసస్' అని కూడా ముద్దుగా పిలిచారు.ప్రకృతి అల్లరి చేస్తే గట్టి తిట్టలేము కదా.అందుకే ఇలా.

### ఎల్ నినో సంభవించడానికి గల కారణం ఏమిటి

సౌత్ అమెరికా దగ్గర ఉన్న పసిఫిక్ మహా సముద్రం నీళు కొన్నిసార్లు వేడెక్కిపోతాయి. ఒక నుంచి రెండు డిగ్రీల వరకు ఎక్కువ వేడిగా అయిపోతాయి. సముద్రం వేడెక్కితే దాని పైన ఉన్న గాలి, మేఘాలు,వానలు అన్నీ గందరగోళం అవుతాయి.అది మన దేశం వరకు వచ్చి వాతావరణాన్ని మార్చేస్తుంది. సాధారణంగా పసిఫిక్ సముద్రం మీద తూర్పు నుంచి పడమరకి గాలులు వీస్తాయి.ఆ గాలులు వేడి నీటిని ఇండోనేషియా, ఆస్ట్రేలియా వైపు తోసేస్తాయి.దాంతో మన ఇండియా వైపు వాన మేఘాలు వస్తాయి.కానీ 2 నుంచి 7 ఏళ్లకి ఒకసారి ఆ గాలులు బలహీనం అయిపోతాయి.లేదా తిరోగమనంలో వీస్తాయి.అప్పుడు వేడి నీళ్లు తిరిగి సౌత్ అమెరికా వైపు అంటే పెరూ,ఈక్వడార్ దగ్గర చేరిపోతాయి.వేడి నీళ్లు ఒక్క కుప్పగా చేరితే సముద్రం వేడెక్కుతుంది. వాతావరణ పరిస్థితుల ప్రభావంతో పసిఫిక్ మహా సముద్రంలో కొన్ని సందర్భాలలో నీళ్ల వేడెక్కిపోయినప్పుడుఎల్ నినో ప్రభావం ఆరంభమవుతుందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

### ఎల్నినో వస్తే ఏమవుతుంది?

ఎల్ నినో ప్రభావంతో భారతదేశంలో వానలు తగ్గిపోతాయి.మనకి వానలు తెచ్చే రుతుపవనాలు బలహీనం అవుతాయి. కరువు వస్తుంది.బోర్లు ఎండిపోతాయి. చలికాలంలో కూడా ఫ్యాన్లు వేసుకోవాల్సి వస్తుంది. 2026లో వేడి అలలు (హీట్వేవ్స్) ఎక్కువయ్యి పంటలు దెబ్బతింటాయి.వరి, గోధుమ,కూరగాయలు పండవు.కూరల రేట్లు పెరిగిపోతాయి.సౌత్ అమెరికాలో మాత్రం వరదలు వస్తాయి. ఆస్ట్రేలియాలో అడవులు తగలబడతాయి. 2015–16లో చాలా పెద్ద ఎల్నినోలు వచ్చాయి. ఇప్పుడు 2024--2026 ఎల్ నినో వచ్చింది.అందుకే ఈ రెండేళ్లు ఎండలు ఎక్కువ,వానలు తక్కువగా కురుస్తాయని వాతావరణ పరిశోధన నిపుణులు చెబుతున్నారు.దీనిపై భవిష్యత్తులో కాలమాన వాతావరణ పరిస్థితులు ఏ విధంగా మారుతాయో మనమంతా వేచి చూడాల్సిందే! జీవి రమణ–ఎంఏ సీనియర్ జర్నలిస్ట్ నక్కపల్లి అనకాపల్లి జిల్లా



# జాతీయ ఐస్ హాకీలో జగ్గంపేట జెండా

- **శ్రీ ప్రజ్ఞ విద్యార్థులు గోల్డ్, బ్రాంజ్ తో రాష్ట్రానికి గర్వకారణం..**

కాకినాడ జిల్లాజగ్గంపేట, జూలై 8: మెట్రో ఉదయం ప్రతినిధి

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జాతీయ ఐస్ హాకీలో విజేతలని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని స్పష్టం చేశారు. జాతీయ వేదికపై సత్తా చాటిన శ్రీ ప్రజ్ఞ: డెహ్రాడూన్ లో జరిగిన జాతీయ ఐస్ హాకీ ఛాంపియన్ షిప్ 2026 లో జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ హైస్కూల్ విద్యార్థులు అరుదైన ఘనత సాధించారు.

మెడల్ మెరుపులు: సీరపు హరిప్రియ రెడ్డి 1 గోల్డ్ ం 1 బ్రాంజ్ డబుల్ మెడల్ విజేత. సీరపు జస్వంత్ రెడ్డి బ్రాంజ్ మెడల్ సాధించి ప్రతిభ చాటాడు. ఒకే పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం ఇదే తొలిసారి. నాయకుల ప్రశంసలు: కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ శ్రీ ప్రజ్ఞ విద్యార్థుల ప్రతిభ అసాధారణమని, ఇది యావత్ కాకినాడ జిల్లాకు గర్వకారణమని అన్నారు. తుమ్మల శ్వేత మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలను సమానంగా ప్రోత్సహిస్తున్నామని, భవిష్యత్‌లో ఒలింపిక్స్ స్థాయిలో కూడా విద్యార్థులను నిలబెట్టడమే లక్ష్యమని చెప్పారు. బండారు నాగబాబు నిరంతర ప్రోత్సాహంతోనే" ఈ విజయం సాధ్యమైందని నిర్వాహకులు తెలిపారు. మార్కులు మాత్రమే కాదు, మెడల్స్ కూడా ముఖ్యమే" శ్రీ ప్రజ్ఞ విద్యాసంస్థలు విద్య ం క్రీడ = సంపూర్ణ విద్యార్థి అనే నినాదంతో ముందుకు






సాగుతున్నాయి అని చైర్మన్ నాగబాబు అన్నారు.

సన్మానం: జాతీయ విజేతలను విద్యాసంస్థల డైరెక్టర్ తుమ్మల శ్వేత సాలువతో సత్కరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు: మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, కె.అభి, లక్ష్మీనారాయణ, కొల్లా శ్రీనివాస్, జ్యోతి, గౌరీ తదితరులు.

## గాదంకిలో గంగమ్మ జాతరకు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



పాకాల జులై 8 (మెట్రో ఉదయం న్యూస్) తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం గాదంకిలో బుధవారం జరిగిన గంగమ్మ జాతరకు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తరువాత పార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లి వారి ఆతిథ్యం స్వీకరించారు. గంగమ్మ జాతర సందర్భంగా గ్రామపెద్దలు, పార్టీ నాయకులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం పార్టీ నాయకులతో కలసి విందులో పాలు పంచుకున్నారు. ఈ జాతర కార్యక్రమంలో పాకాల మండల వై ఎ స్ ఆ ర్ సీ వీ నాయకులు, గాదంకికి చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు

# మంచి విద్యను అందించాలి

- **పాఠశాల, హై స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం సక్రమంగా అమలు చేయాలి.**
- **మౌలిక వసతులు పక్కాగా కల్పించాలి.**
- **రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ అమీన్ అన్సారియా.**

రంపచోడవరం,జూలై 8 :–మెట్రో ఉదయం, బాబ గౌడు. రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు క్వాలిటీ విద్య, డిజిటల్ క్లాసులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రతి పాఠశాలలో పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారీయా పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను, గురుకుల బాలురు పాఠశాలను గ్రౌండ్ను,డిగ్రీ కళాశాల సమీపంలోని గ్రౌండ్ను,ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ను రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారీయా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారీయా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్వాలిటీ విద్యను,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్స్ డిజిటల్ క్లాసులు పక్కాగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు ఉపాధ్యాయులు విద్యను బోధించాలని ఆమె అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్య క్రమాలు నిర్వహించాలని ఆమె అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె అన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు టెస్ట్ బుక్కులు, బట్టలు ప్రతి విద్యార్థికి అందినది లేనిది ఆమె ఆరా తీశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, మరుగుదొడ్ల నిర్వహణ,త్రాగునీటి సౌకర్యం, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ,ఆహార పదార్థాలు నాణ్యత విద్యార్థులకు అందిస్తున్న మెనూ తదితర అంశాలను ఏ విధంగా చేయుచున్నది ఆమె ఆరా తీశారు. మధ్యాహ్నం భోజన పథకం నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పోషక ఆహార ప్రమాణాలను పాటించాలని ఆమె అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో దోమలు ప్రబలకుండా ఎక్కడికక్కడ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. రాష్ట్రంలో పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. మండల పరిషత్ పాఠశాలలో హైస్కూల్లో విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయుచున్నది లేనిది అదేవిధంగా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు అర్థమవుతున్నది లేనిది విద్యార్థులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఏపీఆర్జేసీ పాఠశాల గ్రౌండ్ను డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న గ్రౌండ్ను ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ ను కమిషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి జి.శ్రీరామ్ మూర్తి, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, డిఇ భవాని,సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి జల్లి శంభుడు,మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, ముత్యాలరావు, టీ. మల్లేశ్వరరావు, సత్యనారాయణ, బాలు దొర, నరసింహారావు, సీఎంఓ చినబాబు, కారం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాకాలలో ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు





పాకాల, జూలై 08 (మెట్రో ఉదయం న్యూస్ .

తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండల కేంద్రమైన పాకాలలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించారు. పాకాల బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ... నాడు వైఎస్ఆర్ అందించిన సంక్షేమ పాలన చారిత్రాత్మకమని కొనియాడారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను, ఆయన అందించిన సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాకాల మండల వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు, మండలంలోని పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు వైఎస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో, ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## విద్యుత్ సమస్యలపై వినియోగదారుల ఫోరం ప్రత్యేక దృష్టి

- **ఏపీ ఈపీడీసీఎల్ సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ డాక్టర్ బి. సత్యనారాయణ**
- **మండల పరిషత్ కార్యాలయంలో వినియోగదారుల నుంచి వినతులు స్వీకరించిన చైర్ పర్సన్**
- **వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికల ద్వారా విద్యుత్ సమస్యల పరిష్కారం**

(ఉదయం ప్రత్యేక ప్రతినిధి) నక్కపల్లి, పాయకరావుపేట జూలై 8 :

విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కారం కోసం వినియోదారుల సమస్యల పరిష్కార (న్యాయస్థానం) ఫోరం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ ఈపీడీసీఎల్) వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) చైర్ పర్సన్ డాక్టర్ బి. సత్యనారాయణ హామీ ఇచ్చారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశంలో హాలులో సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ డాక్టర్ బి. సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం జరిగిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార (న్యాయస్థానం) వేదికలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఈ వేదికలో వినియోగదారుల నుంచి అందిన దరఖాస్తులను ఫోరం చైర్ పర్సన్ డాక్టర్ బి.సత్యనారాయణ తీక్షణంగా పరిశీలించారు. ఈ వేదికలో పాల్గొన్న టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, వేంపాడు పిఏసిఎస్ చైర్పర్సన్ వెలగా శ్రీనివాసరావు,మాజీ వైస్ ఎంపీపీ వైబోయినవై రమణ, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు సహా మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుంచి విద్యుత్ వినియోగదారులు పాల్గొని సంబంధిత గ్రామాల సమస్యలపై వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. దీనిలో ప్రధానంగా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో తలెత్తిన విద్యుత్
లో వోల్టేజీ సమస్యలను పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులు సహా విద్యుత్ వినియోదారులు పలువురు సిజిఆర్ఎఫ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇందులో ప్రధానంగా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో పాడైపోయిన స్తంభాల స్థానే కొత్త స్తంభాల ఏర్పాటు చేయాలని, వేంపాడు విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి మండలంలోని మెరక గ్రామాలకు జరిగే విద్యుత్ సరఫరాను గొడిచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ కు మార్పు తదితర సమస్యలనుయు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ వినియోగదారులు పలువురు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.ఈ వేదికలో తమకు అందిన వినతులపై సకాలంలో విచారణ జరిపి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీ ఈపీడీసీఎల్ విశాఖ పట్నం
వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) చైర్ పర్సన్ డాక్టర్ బి. సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కార వేదికలో మండల వ్యాప్తంగా విద్యుత్ ధరల నుంచి వివిధ సమస్యలపై 22 వినతులు అందినట్లు తెలిపారు.ఈ వేదికలో తమకు అందిన సమస్యలను పరిశీలించిన మీదట త్వరలోనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈపీడీసీఎల్ కంపెనీ పరిధిలో ఉన్న అన్ని జిల్లాల్లో 2026లో 447 వరకు ఫిర్యాదులు అందాయని, వీటిలో ఇప్పటికే 293 సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు.మరో 154 సమస్యలకు సంబంధించి





దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు వినియోగదారుల సమస్యల పరిష్కారవై వేదిక (సిజిఆర్ఎఫ్) చైర్ పర్సన్ డాక్టర్ బి. సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమం అనంతరం మండలంలోని చుక్కలవాని లక్ష్మిపురంలో గ్రామంలో వ్యవసాయ బోరులకు ఈపీడీసీఎల్ నిబంధనల మేరకు తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా కావడం లేదని వ్యవసాయ విద్యుత్ వినియోగదారుడు దాట్ల భరత్ కుమార్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ డాక్టర్ బి. సత్యనారాయణ విద్యుత్ వినియోగదారుల ఫారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన సమీప సిహెచ్ఎల్ పురంలోని రైతు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన మీదట అక్కడ తలెత్తిన వ్యవసాయ విద్యుత్ సమస్యపై వినియోగదారుడు దాట్ల భరత్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వ్యవసాయ విద్యుత్ రైతు భరత్ కుమార్ కు సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ డాక్టర్ బి. సత్యనారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిజి ఆర్ఎఫ్ సాంకేతిక సభ్యురాలు ఎం.విజయ చాముండి,ఆర్థిక విభాగం సభ్యులు ఎస్.సుబ్బారావు, స్వతంత్ర విభాగం సభ్యులు ఎం.మురళీ కృష్ణ, అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ, పాయకరావుపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.వి.లక్ష్మీనారాయణ, సత్యవరం అసిస్టెంట్ ఇంజనీర్ నక్కపల్లి జూనియర్ ఇంజనీర్ ఓ.రమేష్ సహా ఏపీ ఈపీడీసీఎల్ పాయకరావుపేట సబ్ డివిజన్ ఏపీ ట్రాన్స్కో సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్పరి మండలం టీడీపి బీజేపీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలకు

ఆస్పరి మండలం మెట్రో ఉదయం 20 26 జూలై 8
ఆస్పరి మండలంలోని కారుమంచి గ్రామంలో నిర్వహించబడనున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి శంకుస్థాపన మహోత్సవ"కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి హాజరవుతున్నారు. తేది: 09.07.2026 గురువారం సమయం: ఉదయం 7:30 గంటలకు స్థలం:కారుమంచి గ్రామం ఈ సందర్భంగా ఆస్పరి మండలంలోని సీనియర్ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు అందరూ తప్పనిసరిగా సమయానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. ఆలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం

## ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యాలయ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమీక్ష



కనిగిరి మెట్రో ఉదయం :::
ఒంగోలు నగరంలో నూతనంగా నిర్మిస్తున్న ఒంగోలు పార్లమెంట్ టీడీపీ పార్టీ కార్యాలయ నిర్మాణ పనులను గౌరవ కనిగిరి శాసనసభ్యులు మరియు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ పార్టీ అధ్యక్షులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత ప్రధానమైన ఆయుధం: దారపనేని



కనిగిరి మెట్రో ఉదయం :::
కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ బుధవారం ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దారపనేని అధికారులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించి, తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించాలని కోరారు. బి ఎల్ ఓ లు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియ లను దారపనేని పరిశీలించారు. 2002 ఓటర్ లిస్టులో అమ్మా, నాన్న పేరు సీరియల్ నెంబర్ మ్యాపింగ్ చేసి ఓట్లను క్రమబద్ధీకరించాలని అధికారులను కోరారు. 2002 సర్ ఓటర్ లిస్టులో పేరు ఉండి అదేవిధంగా 2025 ఓటర్ లిస్టులో పేరు ఉన్నవారు కూడా సెల్ఫ్ మ్యాపింగ్ చేయించుకుంటే మంచిదని దారపనేని అన్నారు. అలాంటివారు బిఎల్ఓ ల వద్దకు వెళ్లి సెల్ఫ్ మ్యాపింగ్ అని చెప్పాలన్నారు. సర్ లో సేకరించిన సమాచారాన్ని వెంటనే డిజిటలైజ్ చేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఓటర్ల జాబితా రూపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ టిడిపి నాయకులు దారపనేని రాజేంద్రప్రసాద్, పోతవరం టిడిపి నాయకులు చెనికల చినమాల కొండయ్య (బొజ్జయ్య), మాధవరావు, మానం మల్లికార్జున రావు, వీఆర్వో చెన్నకేశవులు, బి ఎల్ ఓ రాధా, వీఆర్ఏ మస్తాన్ పాల్గొన్నారు.

## వైఎస్సార్ 77వ జయంతి వేడుకల్లో ఘనంగా పాల్గొన్న కదిరి బాబురావు



కనిగిరి మెట్రో ఉదయం :::
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద ప్రజల కోసం చరిత్రలో నిలిచే విధంగా అనేక ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వై . ఎస్.రాజశేఖర రెడ్డి అని కనిగిరి మాజీ శాసనసభ్యులు, విశాఖపట్నం పార్లమెంట్ వైఎస్సార్సీపీ పరిశీలకులు కదిరి బాబు రావు పేర్కొన్నారు. బుధవారం విశాఖపట్నంలోని వైఎస్సార్సీపీ కార్యాలయం, బీచ్ రోడ్, ఆంధ్ర యూనివర్సిటీ, జిల్లా పరిషత్ కార్యాలయాలలో నిర్వహించిన వైఎస్సార్ 77వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు కే.కే. రాజు, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, రాష్ట్ర వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, నియోజకవర్గ సమన్వయకర్తలు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ చైర్మన్లతో కలిసి కేక్ కట్ చేసి జయంతి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ, వైఎస్సార్ రాష్ట్ర ప్రజల ఆర్థికాభివృద్ధికి ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అత్యవసర సేవలు, జలయజ్ఞం వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి వై . ఎస్ . జగన్ మోహన్ రెడ్డి సరికొత్త సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు, కులమతాలకు అతీతంగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. 2029లో ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరిలో వైయస్ఆర్ 77వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ప్రారంభం



కనిగిరి మెట్రో ఉదయం :::

కనిగిరి: దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని వైఎస్సార్సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైయస్ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మహానేతకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.




# జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

- **ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి.సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య**



ఆస్కరి మండలం మెట్రో ఉదయం 20 26 జూలై 8

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆస్పరి మండల సమితి సమావేశం మండల సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి.గిడ్డయ్యహాజరై వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారము లోకి వచ్చి 12 సం "అయిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేసారో చెప్పాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. సంవత్సరం కు రెండు కోట్ల ఉద్యోగాలు లేవు.నిత్యా వసర సరుకుల ధరలు తగ్గించ లేదన్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో చమురు ధరలు తగ్గిన ఇక్కడ డీజిల్, పెట్రో ల్ ధరలు తగ్గిచ లేదన్నారు. ఈ ప్రభుత్వం ఆదాని, అంబానీ లకోసం పని చేస్తోందని సామాన్య ప్రజల కోసం కాదన్నారు. రాష్ట్రములో అవినీతి పెరిగి పోయిందని, రాష్ట్రం అప్పుల ఆంధ్రగా మారిందన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో పదవి కోసం పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలం అయ్యారన్నారు. ఆగస్టు. 6 నుండి 15 వరకు దేస వ్యాప్త పాదయాత్ర లను ,సెప్టెంబర్ 1 చలో డిల్లీని కార్యక్రమాన్ని విజయవంత చెయ్యాలన్నారు. మరియు ఈనెల 28, 29, 30వ తేదీలలో జరిగే సిపిఐ జిల్లా రాజకీయ సైతాంతిక శిక్షణ తరగతులకు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనే జయప్రదం చేయాలన్నారు. జిల్లాలో ముఖ్యముగా గుండ్రేవు ల , వేదవతి, ఆర్ డి ఎస్, హంద్రీ నివా సుజల స్రవంతి లాంటి ప్రాజెక్టులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పూర్తి చెయ్యాలన్నారు.రాష్ట్రంలో అవినీతి పెరిగి పోయిందన్నారు. పోలీసులు ప్రజా ప్రతినిధులు కుమ్మక్కు అయి దోచు కుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు ఎకరం భూమి 90 పైసలు ఇస్తుందని రైతులకు మాత్రం గిట్టుబాటు ధరలు కల్పించడము లేదన్నారు.పార్టీని బలోపేతం చేసి ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. సమగ్రాభివృద్ధికి సీపీఐ ఎన్నో పోరాటాలను చేసిందన్నారు. సాగు ,తాగు నీటి ప్రాజక్టు లకోసం సిపిఐ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టు లకు నిధులు మంజూరు చేసి పూర్తి కోసం ప్రభుత్వం పై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేనులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి సహాయ కార్యదర్శి రమేష్ రైతు సంఘం నాయకులు ఆంజనేయ ఉరుకుందప్ప బడేసాబ్ శివన్న, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిలు గిడ్డయ్య వీరేష్ గోపాల్ నాగేష్ కృష్ణ నల్లన్న హమాలి నాయకులు గోవిందు చంద్ర ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి లక్ష్మన్న సహాయ కార్యదర్శి రామచంద్ర వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## కూసున్న కొద్దీ.. గుండెకు సుస్తీ!



బోర్ కొట్టినా.. పని ఎక్కువగా ఉన్నా స్క్రీన్‌కే అతుక్కునే రోజులివి. వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ గంటలతరబడి కూర్చోవడం.. స్కూల్‌బస్‌లో.. ప్రయాణంలో.. ఆఫీసులో, టీవీ ముందు, థియేటర్‌లో, వాహనంపై ఇలా స్థలం మారినా కూర్చోవడం మారటం లేదు. ఇలా ఎక్కువసేపు కూర్చోవడం వల్ల వచ్చే సమస్యల్లో గుండె సంబంధిత ఇబ్బందులు ముందువరుసలో ఉన్నాయంటున్నారు వైద్యనిపుణులు. రోజంతా గంటల తరబడి కూర్చోవడం వల్ల గుండె పనితీరు మందగించి గుండె సంబంధిత రోగాలు వస్తున్నాయి అంటున్నారు వైద్యనిపుణులు. ఉదయం లేచింది మొదలు, నిద్రించే వరకు ఆఫీసుకు వెళ్లే ప్రయాణంలో, ఆఫీసులో ఎనిమిది గంటలు కూర్చోవడం, వర్క్ ఫ్రం హోమ్, ఇంటికి వచ్చాక టీవీ చూడటం, మొబైల్ వాడటం ఇలా కారణం ఏదైనా కావచ్చు.. నిరంతరంగా కదలికలు లేకుండా.. ఎక్కువ సేపు కూర్చుంటూ గుండెకు ముప్పు తెస్తున్నాం.

### వ్యాయామం మాత్రమే సరిపోదు..

చాలామంది ఉదయం చేసే వాకింగ్, స్ట్రెచింగ్, వ్యాయామాలు, ఆసనాలు, జిమ్ వంటివి చేసి రోజంతా కూర్చున్నా ఫర్వాలేదు అనుకుంటారు. కానీ, వ్యాయామం చేసినంత మాత్రాన కదలిక లేకుంటే ముప్పు తప్పదని హెచ్చరిస్తున్నారు వైద్య పరిశోధకులు. గంటల తరబడి కూర్చోవడం వల్ల ఎదురయ్యే సమస్యలు వెంటనే కనబడకపోవడం వల్ల ఏం జరుగుతుందిలే అనుకుంటారు. కానీ, ఈ బైఠాయింపు శరీరంలో అనేక మార్పులకు కారణం అవుతుందట. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల మెటబాలిజం మందగించి, శరీరంలో క్యాలరీల ఖర్చు తగ్గిపోతుంది. చెక్కర స్థాయిలు పెరుగుతాయి. దీనివల్ల ఇన్సులిన్ పనితీరుపై ప్రభావం పడుతుంది. ఫలితంగా రక్తనాళాల్లో కొవ్వు పేరుకొని గుండెకు ముప్పు వాటిల్లుతుందని నిపుణుల మాట.

### మనవారికి ఎక్కువ ముప్పు

జన్యుపరమైన ఇబ్బందులు, జీవనశైలిలో మార్పు కారణాలు ఏవైతేనేం.. యుక్తవయసులోనే గుండె జబ్బుల బారినపడుతున్న వారిలో భారతీయులు ముందున్నారు. ఎవరైతే తక్కువ కదలికలతో రోజులు వెళ్లదీస్తున్నారో వారిలో కార్డియో సమస్యలు ఎక్కువ వచ్చినట్లు వర్క్ ఫ్రం హోం ఉద్యోగులపై చేసిన అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. ఒకప్పుడు కొలీగ్‌తో మాట్లాడటానికి నడిచి వెళ్లేవారు. పని ప్రదేశాల్లో మెట్లు ఎక్కేవారు, అవసరమైతే పరుగులు తీసేవారు. వారందరినీ నేడు టెక్నాలజీ స్థిరంగా కూర్చోబెట్టి మొత్తం పనిని మెసేజ్, వీడియోకాల్స్, ఫోన్‌కాల్స్ అంటూ ఒక క్లిక్‌కి మాత్రమే పరిమితం చేసింది. తమాషా ఏంటంటే టెక్నాలజీ మన పనిని సులభం చేసి.. మన దినచర్యలో కదలికలను గుప్పెట్లో పెట్టుకొని ఆయుర్దాయాన్ని తగ్గిస్తున్నది.

### కదలికలే.. స్నేహితులు

శరీర నిశ్చలస్థితి వల్ల మెటబాలిజంలో, గుండె కండరాల్లో, రక్తనాళాల్లో జరిగే మార్పులు పెనుముప్పునకు దారితీయవచ్చు. మరి ఈ ముప్పునుంచి బయటపడే మార్గమే లేదా? ఉంది అంటున్నారు ఆరోగ్య పరిశోధకులు. రోజులో తక్కువ కదలికలు ఉండే వారు సాధారణంగా ఫిట్‌నెస్ ట్రైనర్స్ సూచించే వ్యాయామాలను రెట్టింపు చేస్తేనే ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని సలహా ఇస్తున్నారు. డెడికేటెడ్ వర్కవుట్ సెషన్స్‌పై ఆధారపడే కంటే పని వేళల్లో ప్రతి గంటకు 5 నిమిషాలు నడవడం అలవాటుగా చేసుకోవాలి. ఫోన్ మాట్లాడేటప్పుడు, సహోద్యోగులతో ఆలోచనలను పంచుకొనేటప్పుడు నడకకు ప్రాధాన్యం ఇవ్వాలి. మీరు కూర్చొనే డెస్క్‌కు కొద్ది దూరంలో వాటర్ బాటిల్ ఉంచడం. బాటిల్ అవగానే రీఫిల్ చేయడం లాంటివి నాలుగు అడుగులు వేసేందుకు దోహదం చేస్తాయి. ఈ చిన్న మార్పులేం రక్షిస్తాయి అనుకోకండి. సంస్థలో మన పనిని మెచ్చి అభినందిస్తే సంతోషంతో మరింత ఎక్కువ పని చేయడానికి ఆసక్తి చూపుతాం. మన కోసం నిరంతరాయంగా పనిచేస్తున్న గుండె కోసం ఈ మాత్రం కదల్లేమా! కదలండి.. గుండెకు భద్రత కలిగించండి!!

### వైయస్ఆర్ జయంతి సందర్భంగా

# చింతలపాలెంలో ఘన నివాళులు



కనిగిరి మెట్రో ఉదయం ::::

దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ 4 వ వార్డు చింతలపాలెంలో వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన వైఎస్సార్సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ కార్యక్రమం లో షేక్ అబ్దుల్ గఫార్, సూరసాని మోహన్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కటికల వెంకటరత్నం ,పులి శాంతి, సిరుప గోవర్ధన్ రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, మూల గోపాల్ రెడ్డి ,అయి మల్ల నాగమణి, రామనబోయిన శ్రీనివాసులు, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, పాపసానికృష్ణారెడ్డి, పాపసాని చంద్రమౌళి రెడ్డి, పాపసాని శ్రీనివాసుల రెడ్డి, కోలగాని సుబ్బయ్య , నక్క రామకృష్ణ, నలబాల రత్తమ్మ, ఎర్రబల్లి దేవరాజు, ఇండ్ల రాయుడు,ముద్దా బాబు, బొట్టు శ్రీనివాస్, షేక్ సన్నీ, ఎర్రబల్లి ఆంథోని, వీరాం రెడ్డి సురేష్ బాబు ,కామిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మేకల రాజు, ఎర్రబల్లి సౌరీలు, గోగుల కోటేశ్వరరావు, పాపసాని చంద్రశేఖరు, అట్లా కృష్ణారెడ్డి గజ్జల కోటిరెడ్డి, సూరసాని చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, పోలక సిద్ధారెడ్డి, మార్తాల వెంకటేశ్వర్ రెడ్డి, అచ్చాల శ్రీనివాస రెడ్డి ,కన్నీటి సుబ్బారెడ్డి, భూమిరెడ్డి రామ చంద్రారెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి, తమ్మినేని ఉమా శంకర్ రెడ్డి, తమ్మినేని రమణారెడ్డి, ఏ కుల వెంకటసుబ్బారెడ్డి, తమ్మినేని కొండారెడ్డి, అచ్చాల అంజి, ఇండ్ల భాను, రామిరెడ్డి,పోతిరెడ్డి రమణా రెడ్డి, గొబ్బిళ్ళ శ్రీనివాస యాదవ్, బలసాని యెహోషువ, ప్రతి సురేష్, ముత్యాల ప్రతాప్, చీమలదిన్నె రమేష్, చందా నరసారెడ్డి, సైకం ఏడుకొండల రెడ్డి, నల్లబోతుల శ్రీహరి, మల్లెల నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# కామ్రేడ్ జి పి రామారావు కుటుంబాన్ని ఆదుకుంటాం: సిపిఐ పార్టీ

- **జి పి రామారావు సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య ప్రకటన**

కనిగిరి మెట్రో ఉదయం :::

కనిగిరి మండలం ఏరువారిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన కామ్రేడ్ జి.పి. రామారావు సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కీలక ప్రకటన చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రామారావు కుటుంబాన్ని పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని, వారి పిల్లల విద్యాభ్యాసానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సిపిఐ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ, "రామారావు మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు చిరస్థాయిగా నిలుస్తాయి. వాటిని కొనసాగించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది" అని పేర్కొన్నారు. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కనిగిరి మండల శాఖ రూ.50,000, పామూరు మండల శాఖ రూ.50,000, రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి రూ.25,000 చొప్పున ఫిక్స్డ్ డిపాజిట్‌గా అందజేస్తున్నట్లు వెల్లడించారు. రామారావు పార్టీ మండల కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా సేవలందించారని, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గిరిజనులకు ఇళ్ల స్థలాల కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ, ఆ లక్ష్యాలను సాధించినప్పుడే ఆయనకు ఘన నివాళి అవుతుందని అన్నారు.



ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజశేఖర్ మాట్లాడుతూ, మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొద్ది రోజులకే రామారావును కోల్పోవడం బాధాకరమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ, చిన్న వయసులోనే కమ్యూనిస్టు భావజాలంతో ప్రజాసేవలో ముందుండి నడిపిన నాయకుడు రామారావు అని పేర్కొన్నారు. ఆయన బాటలో యువత ముందుకు రావాలని సూచించారు. రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ, రామారావు చిన్న వయసులోనే కార్మికులు, దళితుల కోసం చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. వారి కుటుంబానికి రూ.25,000 ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్. వెంకట్రావు, బాపట్ల జిల్లా కార్యదర్శి సింగరకొండ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మార్కాపురం జిల్లా అధ్యక్షుడు మౌలాలి, సిపిఐ నాయకులు ఏనుపరి రవీంద్రబాబు, అందే నాసరయ్య తదితరులు పాల్గొన్నారు. చివరగా పోతల ప్రభాకర్ మాట్లాడుతూ, రామారావు ఆశయాలను సిపిఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం కొనసాగిస్తుందని, కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. సభలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, బంధువులకు పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# గల్లంతయిన మత్స్యకార కుటుంబాలకు భరోసా

**పదిలక్షల చొప్పన పరిహారం అందించిన మంత్రి కొల్లు**

**గల్లంతయిన వారి జాడ తెలియక కుటుంబాల్లో విషాదం**



విశాఖపట్నం,జూలై8 విశాఖ సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించింది. తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికీ రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇచ్చింది. బుధవారం మృతుల కుటుంబాలకు మంత్రి కొల్లు రవీంద్ర చెక్కులను అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ ఐదు లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఐదు లక్షలను అందజేశారు. గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వం తక్షణ సహాయం కింద రూ.10 లక్షలు మత్స్యకారుల కుటుంబాలకు అందించి నట్లు మంత్రి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కూడా మత్స్యకారులకు ఇవ్వాల్సిన 63 క్లెయిమ్స్ పెండింగ్‌లో పెట్టారన్నారు. రూ.3.15 కోట్లను కూడా ఈరోజు క్లియర్ చేశామన్నారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. గల్లంతైన మత్స్యకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన డిపార్ట్‌మెంట్‌లతో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతుందని మంత్రి కొల్లురవీంద్ర పేర్కొన్నారు. మరోవైపు మంత్రి రాకను మత్స్యకార కుటుంబాలు తీవ్రంగా నిరసించాయి. తమవారిని రక్షించకుండా ఎందుకు వచ్చారని నిలదీశారు. ఇకపోతే సముద్ర జలాల్లో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు చెందిన మహిళలను ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు. చేపలరేవులోని బోటు ఆపరేటర్ల సంఘం కార్యాలయంలో తమ వారి రాక కోసం ఆత్రుతగా ఎదురుచూస్తూనే ఉన్నారు. బోటు యజమాని కారి చిన్న సురక్షితంగా బయటకు వచ్చి తన కళ్ల ఎదుటే సహచరులు మునిగిపోయారని చెప్పడంతో వారిలో ఆందోళన మరింత తీవ్రమైంది. ఇంటి పెద్దల జాడ తెలియకపోవడంతో పిల్లలతో కుటుంబాన్ని ఎలా నెట్టుకురావాలంటూ హృదయవిదారకంగా రోదిస్తున్నారు. కొందరు కడసారి చూపులకు నోచుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్ వచ్చిన సమయంలో ఒక్కో కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని.. ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని.. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని వారంతా కోరారు.

చేపల రేవుకు పది నాటికల్ మైళ్ల దూరంలో ప్రమాదంలో చిక్కుకున్న సమాచారాన్ని వారి కుటుంబసభ్యులు ఈ నెల 4న సాయంత్రం 4 గంటల సమయంలో మత్స్యకార సంఘాల నేతలకు తెలియజేసినప్పటికీ ఆ విషయం మత్స్య శాఖ అధికారుల దృష్టికి రాత్రి 10.10 గంటల వరకు వెళ్లలేదు. ఈలోపు నష్టం జరిగిపోయింది. మత్స్యకారులు సమాచారమివ్వగానే అధికారులకు తెలియజేసి ఉంటే సెర్చింగ్ ఆపరేషన్ అదే రోజు సాయంత్రం ప్రారంభమయ్యేది. రాత్రి 9 గంటల వరకు బోల్తా పడిన బోటుపై సాయం కోసం మత్స్యకారులు ఎదురుచూశారు. పడవ మునిగిపోతుండటంతో సముద్ర జలాల్లో ఈత కొడుతూ ప్రాణాలను కాపాడుకునే ప్రయత్నం చేశారు. తమకు మధ్యాహ్నం 2 గంటల సమయంలో తిరిగి వస్తున్నామని సమాచారం వచ్చిందని.. 4 గంటల సమయంలో ప్రమాదంలో చిక్కుకున్నారని భావించి మత్స్యకార సంఘాల నాయకులకు తెలియజేసినట్లు మత్స్యకార మహిళలు చెప్పిన విషయాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. మత్స్య శాఖ డీడీకి విషయం తెలియగానే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. శనివారం రాత్రి 11 గంటల సమయంలో కోస్టుగార్డును అప్రమత్తం చేశారు. నౌకలు కాకినాడలో ఉండటంతో ఆదివారం ఉదయం నుంచి గాలింపు చర్యలు మొదలయ్యాయి. మత్స్యకారులు సమాచారం ఇచ్చిన వెంటనే అధికారులకు తెలియజేస్తే మెరుగైన ఫలితాలు ఉండేవని.. సమాచార లోపంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ఇప్పుడు అయోధ్య..గతంలో వారణాసి

**దేవుళ్లకే పంగనామాలు పెట్టిన దగుల్బాజీలు**

**హిందువుల విశ్వాసాలను దెబ్బతీసిన దౌర్భాగ్యులు**

వారణాసి,జూలై8 ఆలయంలో దోపిడీ అంటే భక్తుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దోచుకోవడమే. ఇటీవల అయోధ్య రామమందిర విరాళాల చోరీ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయోధ్య రామాలయంలో విరాళాల దుర్వినియోగం కేసు నేపథ్యంలో, గతంలో జరిగిన కాశీ విశ్వనాథుడి ఆలయ దోపిడీ ఘటన మళ్లీ చర్చనీయాంశమైంది. నాలుగు దశాబ్దాల క్రితం, కాశీ విశ్వనాథ ఆలయంలో జరిగిన ఒక దొంగతనం కారణంగా దాని నిర్వహణను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసి వచ్చింది. 1983 జనవరిలో, కాశీ విశ్వనాథ ఆలయ గర్భగుడిలో శివలింగం చుట్టూ ఉన్న 2.6 కిలోల బంగారు ఆభరణాలు, దాదాపు 9 కిలోల వెండి చోరీకి గురయ్యాయి. ఈ చోరీకి పాల్పడిన 11 మందిని అరెస్ట్ చేశారు. అప్పుడు కూడా ఆలయంలో పని చేసే వారి సహాయంతోనే దోపిడీ జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. ఘటన అనంతరం కాశీ విశ్వనాథ ఆలయ భద్రత, ఆర్థిక నిర్వహణలో లోపాలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకొచ్చింది. ఆలయ నిర్వహణను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రస్ట్ బోర్డు ఆధీనంలోకి తీసుకువచ్చింది. అప్పటి నుంచి భద్రతా వ్యవస్థలు, విరాళాల లెక్కింపు, పరిపాలనలో పలు సంస్కరణలు అమల్లోకి వచ్చాయి. అయోధ్య రామమందిర విషయంలో కూడా ప్రభుత్వం నూతన సంస్కరణలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కాగా, రామ మందిర ఆలయ ట్రస్టుకు జవాబుదారీగా ఉండే సీఈవో నియామకానికి తాము అంగీకరిస్తామని, అయితే ప్రభుత్వ స్వాధీనాన్ని మాత్రం అనుమతించబోమని వీహెచ్‌పీ తెలిపింది. శ్రీ రామ్ జన్మభూమి ఆలయాన్ని ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువచ్చే ఏ ప్రయత్నాన్నైనా తాము వ్యతిరేకిస్తామని వీహెచ్‌పీ పేర్కొంది.

## తుంగతుర్తి కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు

మండలాధ్యక్షుల నియామకంపై వ్యతిరేకత

పరస్పరం దాడులు చేసుకున్న ఎమ్మెల్యే, వ్యతిరేక వర్గాలు

సూర్యాపేట,జూలై8 జిల్లా కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ వివాదాలు ఒక్కసారిగా బహిర్గతమయ్యాయి. అర్వపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణ ఉద్రిక్తతకు దారి తీసింది. ఛలో గాంధీభవన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీలోని అసంతృప్తి నేతలు పిలుపునిచ్చారు. దీంతో వారిని ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుకున్నారు. ఇరు వర్గాలు రాళు, కర్రలతో దాడులు చేసుకున్నారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపుచేసేందుకు ఇరువర్గాలపై లాఠీఛార్జి చేశారు. సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో ఇటీవల ప్రకటించిన తొమ్మిది మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను మార్చాలంటూ ఎమ్మెల్యే అసంతృప్తి వర్గం నేతలు బుధవారం ఛలో గాంధీభవన్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో అర్వపల్లి చౌరస్తాకు వారి వాహనాలు చేరుకోగానే ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలతో దాడులకు దిగారు.

# కాళేశ్వరం కథ కంచికి చేరేదెలా ?



హైదరాబాద్,జులై8 కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎడతెగని పంచాయితీతో నష్టపోతున్నది రాష్ట్రప్రజలే. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల మధ్య పంచాయితీ కారణంగా నీటిని కోల్పోతున్నాం. ఉన్న ప్రాజెక్టును ఉపయోగించుకునేలా చేసుకుని ముందుకు సాగడమే ఉత్తమం. అంతే తప్ప మళ్లీ తుమ్మడిహట్టి వద్ద కొత్త ప్రాజెక్ట్ అంటూ ప్రజాధనం వృధాచేయడం ఎంతమాత్రం సరికాదు. మేడిగడ్డ రిజర్వాయర్‌ను బాగు చేసుకోవడం, నీటిని వాడుకోవడం మినహా మరో గత్యంతరం లేదు. నిజానికి ఇక్కడ ప్రాజెక్ట్ నిర్మాణం కన్నా మించి ఖర్చు చేశారన్నది వాదన. అందుకు సంబంధించి మాత్రమే విచారణ సాగాలి. నిధులు దుర్వినియోగం జరిగితే నిలదీయాలి. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు ముందుకు సాగాలి. దీన్ని ఇంకా తవ్వుతూ పోవడం వల్ల ఉపయోగం ఉండదన్నది గత రెండున్నరేళ్లుగా చూస్తున్నాం. నది తప్పు అంటే ..నీది తప్పు అంటూ ఇరు పార్టీల నేతలు పరస్పరం విమర్శించుకుంటూ..ఇది వారిద్దరి గొడవగా మార్చారు. ఇది ప్రజల సమస్య. తెలంగాణ ప్రజల సమస్య. ఖర్చు పెట్టిన డబ్బుకు న్యాయం చేయడం ముఖ్యం. అలాగే అవినీతి జరిగితే దానిపై పోరాడాలి. రెండున్నరేళ్లు గడిచినా ఇంచుమందం కూడా చర్య తీసుకోలేదు. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఉపయోగించుకునేందుకు ఏంచేస్తే మంచిదో అదే చేయాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలతో కాలం వృధా చేయరాదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్‌కు ఓపెన్ ఛాలెంజ్ విసిరినా ఆయన సమాధానం చెప్పడని తేలిపోయింది. అసెంబ్లీలో గతంలోనూ చర్చ సాగింది. మరిన్ని చర్చలు చేయాలనుకోవడం సరికాదు. చర్చ కేవలం అవినీతిపైనే జరగాలి. కాళేశ్వరంలో ఎంతమేర అవినీతి జరిగిందన్నదే ముఖ్యం. అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా, రావడానికి కెసిఆర్ సిద్దంగా లేరు. ఇది జరగమెరిగిన సత్యం. కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ అన్నది, అవినీతిపైనే సాగితే మంచిది. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ల బాధ్యతను చేపట్టాలి. అలా చేసినా ఉపయోగామా లేదా అన్నది ఆలోచన చేయాలి. లక్షకోట్లను ఖర్చు చేశారు కనుక దానితో నీటిని ఉపయోగిం చుకునే శక్తి ఉంటుందా లేద అన్నది నిపుణులతో చర్చించాలి. కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయకపోవడం వల్లే అది నిరూపయోగంగా మారింది. ప్రస్తుతానికి బ్యారేజీల్లో నీళ్లు నింపి ఎత్తిపోయాలని నిపుణుల కమిటీ చెప్పిందంటున్న సిఎం రేవంత్, దానిని ఎలా వయబుల్ చేస్తారో ప్రజలకు తెలియ చేయాలి. అంతే తప్ప మళ్లీ తుమ్మడిహట్టి అంటూ ప్రజలను మరోమారు ప్రాజెక్టుల పేరుతో ముంచరాదు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా కాంగ్రెస్ చిత్తశుద్దిని చాటుకోవాలి. కాళేశ్వరంలో ఒకవేళ బలవంతంగా నీళ్లు నింపితే బ్యారేజీలు పూర్తిగా కూలిపోతాయని అంటున్నారు. భద్రాచలం నగరం మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అది నిజమే అయితే న ఇపుణుల కమిటీ నివేదికలను బయటపెట్టాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్క నీరు తీసుకోకుండానే.. తాము అధికారంలోకి వచ్చాక వేల కోట్ల అప్పులు కట్టాల్సి వచ్చిందని సిఎం రేవంత్ అంటున్నారు. ఇదే సందర్భంలో అప్పులను తగ్గించుకోవడం, ఉచిత పథకాలను సమీక్షించడం కూడా చేయాలి. అదేపనిగా అప్పులు చేస్తూ పోతే రాష్ట్రం భరించే శక్తి కోల్పోతుందని గుర్తించాలి. నిపుణుల కంటే ఎవరు మంచి సలహాలు ఇచ్చినా తీసుకుంటామని చెబుతున్న రేవంత్ రెడ్డి ముందుగా ఆ పని చేయాలి. ఇప్పటికే ఎల్‌నినో వల్ల వర్షాలు వెనక్కి పోయాయి. గోదావరిలో ఇప్పుడే కొద్దిగా న ఈరు వస్తోంది. ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు నీరు వస్తోంది. దీనిని ఒడిసి పట్టుకుని చెరువులు, ప్రాజెక్టులు నింపుకుంటేనే రైతులకు నీరు అందుతుంది. తాగునీటికి పరిష్కారం దక్కుతుంది. కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదు. ప్రజా సొమ్ము గోదారి పాలు కాకుండా కాపాడటమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగ ఆనడచుకోవాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు, ప్రస్తుత పరిస్థితులు, ప్రాజెక్టు రీడిజైన్, నిర్మాణంలో అవినీతి వంటి అంశాలను ఇంకా చర్చించడం వల్ల లాభం లేదు. నిత్యం అదే విషయం ప్రస్తావించకుండా ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. రూ.38 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు పెంచారని సీఎం రేవంత్ విమర్శించారు. నివేదిక మారినా ఆయకట్టు ఏ మాత్రం మారలేదన్నారు. ప్రాజెక్టుపై కొన్ని అపోహలను ప్రతిపక్షం సృష్టించిందని, అవి తప్పని అన్ని ఆధారాలతో సహా చూపించామన్నారు. ఈ మేరకు కాళేశ్వరంపై నిపుణుల కమిటీ నివేదికను ప్రజల ముందుంచామని రేవంత్ పేర్కొన్నారు. అదే నిజమయితే ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై పోరాడాలి. నిధులు ఎక్కడ దారి మళ్లాయో గుర్తించాలి. తుమ్మిడిహెట్టి ద్వారా తాగు, సాగునీరు, పరిశ్రమల కు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పడం ఇప్పుడు సాధ్యం అయ్యే పనికాదు. తుమ్మడి హట్టికి మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతాయని అభ్యంతరాలు వచ్చాయి కనుకనే మహారాష్ట్ర దీనికి అంగీకరించలేదు. విభజనకు ముందే ఈ పనిచేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయింది. ఏది ఏమైనా అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ అబద్దాలతో మభ్యపెట్టడం ద్వారా ప్రజాధనాన్ని వృధా చేయరాదు. కాళేశ్వరానికి ఇక ఒ మంచి ముగింపు తీసుకుని రావడం ఉత్తమం.

# పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న అగ్గి

**ఇరాన్, అమెరికాల మధ్య పరస్పర దాడులు**

**అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు**

**బహ్రెయిన్, కువైట్‌లపై దాడులు**

టెహ్రాన్,జులై8 పశ్చిమాసియాలో మళ్లీ అగ్గి రాజుకుంటోంది. పశ్చిమాసియా మరోసారి నిప్పుల కొలిమిగా మారింది. అమెరికా-ఇరాన్ పరస్పర దాడులతో గల్ఫ్ దేశాల్లో సైరన్ల మోత మోగుతోంది. అగ్రరాజ్య దాడులపై తీవ్రంగా మండిపడ్డ టెహ్రాన్.. ప్రతీకార దాడులు మొదలుపెట్టింది. బహ్రెయిన్, కువైట్‌లో అమెరికాకు చెందిన 85 సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు ప్రయోగించింది.

హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై దాడులకు ప్రతిస్పందనగా.. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. దీనిపై ఐఆర్‌జీసీ తీవ్రంగా స్పందించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అగ్రరాజ్యం ఉల్లంఘించిందని ఆరోపించింది. దీనికి తాము కూడా ప్రతీకారం తీర్చుకుంటామని, అందుకే ఈ తాజా ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించింది. బహ్రెయిన్ లోని యూఎస్ ఫిఫ్త్ ఫ్లీట్, కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్ బేస్ సహా అగ్రరాజ్యానికి చెందిన 85 కీలక మిలిటరీ స్థావరాలను టా÷-గ్గ÷ట్ చేసినట్లు పేర్కొంది. వాటిపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిపింది. బుషెహర్‌లో అమెరికా అత్యాధునిక డ్రోన్ ఎంక్యూ-9ను కూల్చినట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది.

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు జరుగుతోన్న వేళ ఈ ఉద్రిక్తతలు చోటుచేసుకోవడం గమనార్హం. దీనిపై ఐఆర్‌జీసీ స్పందిస్తూ.. తమ చారిత్రక కార్యక్రమాన్ని మరుగున పడేసేందుకు వాషింగ్టన్ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టింది. తాజా దాడులపై ఇరాన్ స్పీకర్ ఘాలిబఫ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వేధింపులు, బెదిరింపుల శకం ముగిసింది. ఇక మేం తలొగ్గబోం. అమెరికా

తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడుతోంది. ఆ దేశం ఎంత ఒత్తిడి చేసినా.. టెహ్రాన్ లొంగిపోదని రాసుకొచ్చారు. ఇరాన్‌పై ఈసారి అతిపెద్ద దాడి జరిపినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. దాదాపు 80కి పైగా లక్ష్యాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేసినట్లు తెలిపింది. టెహ్రాన్ కమాండ్, కంట్రోల్ నెట్‌వర్క్‌లు, కోస్టల్ రాడార్ సైట్లు, యాంటీ షిప్ మిసైల్ సామర్థ్యాలు, గగనతల రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. ఈ దాడుల్లో ఐఆర్‌జీసీకి చెందిన 60 చిన్న బోట్లు ధ్వంసమైనట్లు వెల్లడించింది. కాగా.. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాటో శిఖరాగ్ర సదస్సు కోసం తుర్కియేలో ఉన్నారు. అక్కడి నుంచే ఇరాన్‌పై తాజా దాడులకు ఆయన ఆదేశాలిచ్చినట్లు సమాచారం. మొత్తంగా అమెరికా,ఇరాన్ పరస్పర దాడులతో మళ్లీ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులు చేసింది. హర్మూజ్ జలసంధిలో మూడు వాణిజ్య నౌకలపై దాడులు జరిగిన గంటల వ్యవధిలోనే ఇరాన్ సైనిక స్థావరాలు, నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపై విరుచుకుపడింది. ఈమేరకు యుఎస్ సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. అంతర్జాతీయ జలమార్గంలో అమాయక పౌరులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై దాడులకు ఇరాన్ మూల్యం చెల్లించుకునేలా.. అమెరికా దళాలు ఈ దాడులు చేపట్టాయని పేర్కొంది. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలు, క్షిపణి నిల్వలు, డ్రోన్‌ల ప్రయోగ స్థావరాలను తమ సేనలు లక్ష్యంగా చేసుకున్నట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఇరాన్ నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపైనా దాడులు చేసినట్లు చెప్పారు. ఖేష్మ్, బందర్ అబ్బాస్‌లలో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ దాడులకు ముందే చమురు విక్రయాలకు సంబంధించి ఇరాన్ లైసెన్స్‌ను అమెరికా రద్దు చేసింది. హర్మూజ్‌లో ఇరాన్ చర్యలు ఆమోదయోగ్యం కావని, అందుకే లైసెన్స్‌ను రద్దు చేసినట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఈ చర్యను ఇరాన్ విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది. ఇది తాత్కాలిక ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. దీని పర్యవసానాలకు అమెరికా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పింది. ఇకపోతే బహ్రెయిన్, కువైట్‌పై బుధవారం ఇరాన్ దాడులు చేసింది. బహ్రెయిన్‌లో మిస్సైల్ అలర్ట్ సైరన్ మోగించారు. ఇరాన్‌పై మంగళవారం అమెరికా దాడులు చేసిన నేపథ్యంలో.. కౌంటర్‌గా ఇరాన్ అటాక్ చేసింది. అలర్ట్ సైరన్ మోగిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని బహ్రెయిన్ ప్రకటన చేసింది. బహ్రెయిన్‌లో కానీ, కువైట్‌లో కానీ డ్యామేజ్ అయినట్లు ప్రస్తుతం ఎటువంటి సమాచారం లేదు. తాజాగా హోర్ముజ్ జలసంధిలో మూడు ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ దాడి చేసింది. ఆ దాడులకు బదులుగా శక్తివంతమైన రీతిలో అమెరికా ప్రతిదాడి చేసింది. సుమారు 80 టార్గెట్లను ధ్వంసం చేశామని, దీంట్లో ఐఆర్జీసీకి చెందిన 60 బోట్లు ఉన్నట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొన్నది. ఖాసిమ్ దీవి, బందర్ అబ్బాస్, సిరిక్ ప్రాంతాలపై దాడులు జరిగినట్లు ఇరానీ మీడియా తెలిపింది. స్థానిక ప్రజలు గాయపడినట్లు తెలిసింది. అయితే హోర్ముజ్‌లో మూడు ట్యాంకర్లపై దాడికి తామే బాధ్యులమని ఇరాన్ ఇప్పటి వరకు ప్రకటించలేదు.

## ఆళ్లగడ్డలో రాజకీయ ఉద్రిక్తత

టిడిపి, వైకాపా నేతల పరస్పర సవాళ్లు

అవినీతి నిరూపించాలటూ అహోబిలం చేరుకున్న అఖిలప్రియ

ఇరువర్గాలను అదుపు చేసిన పోలీసులు

నంద్యాల,జూలై8 నంద్యాల జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ఆళ్లగడ్డలో తెదేపా, వైకాపా నేతల సవాళ్లతో రాజకీయం వేడెక్కింది. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. అహోబిలం క్షేత్రంలో తలనీలాల అంశంపై తెదేపా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ , వైకాపా మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అహోబిలం మఠంలో భూమా అఖిలప్రియ అక్రమాలకు పాల్పడుతున్నారని బ్రిజేంద్రరెడ్డి ఆరోపించారు. దీనిపై భూమా అఖిలప్రియ స్పందిస్తూ.. తాను ఎలాంటి అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. అహోబిలం మఠంలో ఉంటానని.. అక్కడికి వచ్చి తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలన్నారు. ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బ్రిజేంద్రరెడ్డికి అఖిలప్రియ సవాల్ విసిరారు. లేనిపక్షంలో బ్రిజేంద్రరెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పినట్లుగానే ఎమ్మెల్యే అహోబిలం చేరుకున్నారు. మరోవైపు ఆళ్లగడ్డ నుంచి బ్రిజేంద్రరెడ్డి అహోబిలం వెళ్లేందుకు బయల్దేరగా ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు ఆయన్ను అడ్డుకున్నారు. దీంతో అహోబిలం నుంచి ఆళ్లగడ్డకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బయలుదేరడంతో స్థానికంగా హైటెన్షన్ నెలకొంది. మాజీ ఎమ్మెల్యే గంగుల నాని చేసిన వ్యాఖ్యలు, ఆరోపణల నేపథ్యంలో ఆయన నివాసానికి నేరుగా వెళ్లనున్నట్లు సమాచారం వెలువడటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాను చేసిన ఆరోపణలను నిరూపించేందుకు గంగుల నాని అహోబిలానికి వెళ్లలేదనే చర్చ జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యే అఖిలప్రియ ఆళ్లగడ్డకు బయలుదేరడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలతో రెండు వర్గాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరే అవకాశం ఉండటంతో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. గంగుల నాని ఇంటి వద్దకు చేరుకునే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు.

# బేటీ బచావో - బేటీ పడావో

- **మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాల ఝరాసంగం.**
- **జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.**

సంగారెడ్డి జిల్లా (ఉదయం ప్రతినిధి జూలై 8) మహిళా సాధికారత కేంద్రం సహకారంతో బేటీ బచావో - బేటీ పడావో (BBBP) కార్యక్రమంలో భాగంగా, ఝరాసంగం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినుల కోసం అవగాహన కార్య క్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి కె. లలిత కుమారి గారు మాట్లాడుతూ, బాల్య వివాహాల నిషేధ చట్టం -2006, పోష్ (POSH) చట్టం, పోక్సో (POCSO) చట్టం, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు సంబంధించిన హెల్ప్‌లైన్ నంబర్లు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆడపిల్లల ప్రాముఖ్యత, విద్య యొక్క అవసరం, మహిళల భద్రత మరియు సాధికారతకు సంబంధించిన పలు అంశాలపై విద్యార్థినులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ, డీసీపీవో, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త, మెడికల్ ఆఫీసర్, సఖి సెంటర్ ప్రతినిధులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పోలీసు శాఖ సిబ్బంది, జెండర్ స్పెషలిస్ట్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.






# యోగ ధ్యానం ద్వారానే అనేక సమస్యలు వ్యాధులు దూరం

- **ముగింపు సమావేశంలో చిట్యాల సర్పంచ్ తౌటమ్ లక్ష్మీ అంతయ్య**

చిట్యాల మెట్రో ఉదయం న్యూస్

యోగా ధ్యానం సాధన ద్వారా సమస్యలు తగ్గి వ్యాధులు దూరమైతాయని మనిషి ఆయుష్షు పెరుగుతుందని చిట్యాల సర్పంచ్ తవటం లక్ష్మీ అంతయ్య అన్నారు గత మూడు రోజులుగా చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ట్రైనర్స్ చెరుకుపల్లి రవీందర్ మాధవి గార్లు నిర్వహించిన యోగా ద్యానోత్సవ శిక్షణ శిబిరం ముగింపు సమావేశం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ సర్పంచ్ లక్ష్మిలు మాట్లాడుతూ మనిషి ధైనందిన జీవితంలో ఎంతో ఉపకరించు యోగ ధ్యానం శిక్షణ శిబిరము చిట్యాలలో ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని ప్రస్తుతమున్న మానసిక ఒత్తిడి లను తట్టుకోవాలంటే ప్రతివారు తప్పనిసరిగా యోగ ధ్యానాన్ని చేయాలని వారు సూచించారు అభ్యాసకులు ప్రతిరోజు తప్పనిసరిగా ఉదయము సాయంత్రము యోగా ధ్యానం చేయడము అలవాటు చేసుకుంటే అనేక సమస్యలు దూరం కావడంతో పాటు వ్యాధులు సైతం వారి దరి చేరవని అన్నారు మరింత మందికి ధ్యానం యోగ చేరే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను వారు కోరారు ఈ సందర్భంగా పలువురు అభ్యాసకులు మాట్లాడుతూ శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ఫుల్నెస్ సంస్థ గత సంవత్సర కాలంగా చేపట్టిన యోగా ద్యానోత్సవం మూలంగా అనేక ప్రయోజనాలను పొందడం జరిగిందని వారు తెలిపారు ప్రశాంతమైన జీవితాన్ని గడపాలంటే ప్రతి ఒక్కరూ యోగ ధ్యానంపై దృష్టి సారించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి అభ్యాసకులు పాల్గొన్నారు.



## సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) కార్యక్రమంపై ఓటర్లకు అవగాహన కల్పించిన వీరారెడ్డి నరేందర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 08, ఉదయం :
బుధవారం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని దుర్గా ఎస్టేట్ 578వ బూత్‌లో ఉన్న వెంకటేశ్వర కాలనీ కమ్యూనిటీ హాల్‌లో, బూత్ లెవల్ అధికారులతో (బిఎల్ఓ లు) కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ (సర్) కార్యక్రమంపై ఓటర్లకు అవగాహన కల్పించారు బీఆర్ఎస్ పార్టీ 578వ బూత్ ఇన్‌చార్జ్, సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఓటర్ల ఏనుమేరేషన్ ఫార్మ్ ను పరిశీలించడం, ఈపిఐసి /ఓటర్ వివరాలను ధృవీకరించడం, సంబంధిత బూత్‌లను గుర్తించడం, నింపిన ఫారమ్‌లను స్వీకరించడం, అలాగే ఏనుమేరేషన్ ఫారం ను సరైన విధంగా ఎలా నింపాలో ప్రజలకు బిఎల్ఓ లతో కలిసి వివరించారు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ (సర్) కార్యక్రమం ఉద్దేశం అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడం, అనర్హ లేదా తప్పు నమోదులను సరిచేయడం. ఇందుకోసం బిఎల్ఓ లు ఇంటింటికీ వెళ్లి ఏనుమేరేషన్ ఫార్మ్ పంపిణీ చేసి, వాటిని సేకరించి ధృవీకరణ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ కార్యదర్శి మహేష్, అశోక్ కుమార్, కాలనీ సభ్యులు, వివిధ కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 08, ఉదయం :
వైఎస్సార్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వై . ఎస్ . రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం జూలై 8ను వైఎస్సార్ జయంతిగా విస్తృతంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిరుపేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108 ఉచిత అంబులెన్స్ సేవలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక ప్రజాహిత పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేతగా వైఎస్సార్ గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

## మంచి అలవాట్లు, సత్ప్రవర్తన ప్రాథమిక విద్య నుంచే విద్యార్థులు అలవర్చుకోవాలి: బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్




కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 08, ఉదయం :
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129వ డివిజన్ సూరారం పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న "ఆన్ టైం స్కూల్"లో మొక్కల పెంపకం, పచ్చదనం పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించగా, బుధవారం బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు ప్రాథమిక విద్య దశ నుంచే మంచి అలవాట్లు, సత్ప్రవర్తనతో పాటు పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. మొక్కల పెంపకం ద్వారా వాతావరణ సమతుల్యత కాపాడబడుతుందని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉదయ్ కిరణ్, ప్రిన్సిపల్ పద్మ కుమారి, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కోలా శ్రీకాంత్, సిద్ధిక్, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, యోగ మల్లేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ వరకు బస్సు సౌకర్యం కల్పించండి

- **వేములవాడ డిపో మేనేజర్‌కు వినతి పత్రం**
- **జగిత్యాల జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్.**

కొడిమ్యాల, జులై 8 (మెట్రో ఉదయం); రిపోర్టర్ కొండూరి సురేష్
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కు వివిధ గ్రామాల నుండి విద్యార్థిని విద్యార్థులు వస్తుంటారు. ఇందుకుగాను ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం కల్పించారు. కానీ ఈ మధ్యన సరైన వేళకు బస్సు రాకపోవడం,అంతేకాకుండా వచ్చిన బస్సు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద పిల్లలను దించి వెళ్తుంది.దూరం నడవవలసి వస్తుంది.కొందరు మధ్యలోనే వెళ్ళిపోతున్నారు. బాలికలు కూడా దూరం నడవవలసిరావడం వలన రహదారి వెంట ఇబ్బందులు పడుతున్నారు. కావున ఆర్టీసీ వారు ఇచ్చిన బస్సు సౌకర్యమును మోడల్ స్కూల్ వరకు నడిపి బడి పిల్లల అసౌకర్యమును తొలగించాలని కోరుతూ వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ కు జగిత్యాల జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ వినతి పత్రం సమర్పించారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడిగా మార్తి శ్రీనివాసరావు ఏకగ్రీవ ఎన్నిక...

- **భద్రాచలం అక్షయ్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా సమావేశం...**
- **నూతన జిల్లా కమిటీ ఘనంగా ప్రమాణ స్వీకారం.. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ...**



కరకగూడెం, జులై 8 ( ఉదయం ) రిపోర్టర్ సారిక: భద్రాచలం వేదికగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా సమావేశం - జిల్లా ఉపాధ్యక్షుడిగా మార్తి శ్రీనివాసరావు ఏకగ్రీవ ఎన్నిక భద్రాచలం పట్టణంలోని అక్షయ్ ఫంక్షన్ హాల్‌లో ఈరోజు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీ శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఆంధ్రప్రభ పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి మార్తి శ్రీనివాసరావు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు సంఘం నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తి అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు...

## టీయూడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మొహమ్మద్ ఫారుఖ్

- **జర్నలిస్టుల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ప్రతిజ్ఞ**



కరకగూడెం: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కరకగూడెం మండలానికి చెందిన సాక్షి దినపత్రిక రిపోర్టర్ మొహమ్మద్ ఫారుఖ్ ఎన్నికయ్యారు.ఈ మేరకు బుధవారం భద్రాచలంలో నిర్వహించిన జిల్లా సెమినార్‌లో రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో ఆయన నూతన బాధ్యతలను స్వీకరిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ఫారుఖ్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తానని, యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి అందిస్తానని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.కాగా మొహమ్మద్ ఫారుఖ్‌కు స్థానిక జర్నలిజంలో సుదీర్ఘ అనుభవం ఉంది.గతంలో పినపాక నియోజకవర్గ ఐజేయూ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సేవలందించారు.అలాగే కరకగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ, స్థానిక విలేకరుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారు. జిల్లా కమిటీలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అవకాశం దక్కడంపై కరకగూడెం ప్రెస్ క్లబ్ సభ్యులు,తోటి జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## డీపీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చుంచు నరేష్



హనుమకొండ, జూలై 8(మెట్రో ఉదయం ): దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మూలవాసి, అంబేద్కర్ వాది చుంచు నరేష్ నియమితులయ్యారు. డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ ఆదేశం మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ బుధవారం నియామక ఉత ర్వులు జారీ చేశారు. జిల్లాలో దళిత సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చుంచు నరేష్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన డిబీ ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కు కృతజ్ఞతలు తెలిపారు.

# బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో రూ.45 లక్షలతో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 08, ఉదయం :
సాయి నగర్ బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో బాల బ్రహ్మాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 45 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి కృషి ఫలితంగా మంజూరయ్యాయని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కోలన్ హన్మంత్ రెడ్డి డబుల్ బెడ్‌రూమ్ కాలనీ కమిటీ స్థలంలో కొబ్బరికాయ కొట్టి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో కాలనీ ప్రజలకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలు మరియు ఇతర ప్రజా అవసరాలకు ఒక శాశ్వత వేదిక అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్ కాలనీ కమిటీ సభ్యులు, కాలనీ నివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



చిట్యాల, నల్లగొండ:జూలై 08(మెట్రో ఉదయం):
రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రూ. 9 వేల కోట్ల నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతు భరోసా పథకం ద్వారా రాష్ట్రంలోని రైతులకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్‌చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మీ సైదులు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, కౌన్సిలర్ దేశపాక లత రాజేష్, కో-ఆప్షన్ సభ్యులు బెల్లి సత్తయ్య, ఇమ్రాన్, నాయకులు పాటి మాధవరెడ్డి, మేడిశెట్టి ఉమాశంకర్, బొబ్బల రాంరెడ్డి, కొమటిరెడ్డి రాంరెడ్డి, చిలువేరు శేఖర్, వరకాంతం నరేందర్‌రెడ్డి, గాలి లింగయ్య, రుద్రారపు లింగస్వామి, పోకల యేసు చొల్లేటి శ్రీకాంత్, అమరోజు మదన్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జయంతి వేడుకలు



చిట్యాల, నల్లగొండ: జూలై 08(మెట్రో ఉదయం):
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ఎద్దులపురి కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదల సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. అలాగే పెద్దకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, కౌన్సిలర్లు నాగిళ్ల సుధాకర్, కుక్కల మోహన్, జక్రిపోతుల సత్యనారాయణ, బొబ్బలి సందీప రామ్ రెడ్డి , కో ఆప్షన్ సభ్యులు బెల్లి సత్తయ్య ఎస్.కె ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిశెట్టి ఉమాశంకర్ , వనం వెంకన్న, పాటి మాధవ రెడ్డి, ఇమ్మడి వెంకన్న, గుండబోయిన సైదులు , దేశపాక రాజేష్ ,సిలువేరు శేఖర్, మన్నెం సైదులు, దాసరి వెంకన్న, జిట్ట శేఖర్ , రుద్రారపు లింగస్వామి దామును రీ అశోక్, ఎస్.కె ఫరీద్ ఎస్.కె అక్రమ్ పాల్గొన్నారు

## జర్నలిస్టు నర్సింగరావును పరామర్శించిన మామిడి బాల్‌రెడ్డి



సికింద్రాబాద్, జులై 08 (మెట్రోఉదయం)
నమస్తే తెలంగాణ రిపోర్టర్ నర్సింగరావుకు ఇటీవల బైపాస్ శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో పద్మారావు నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి బాల్‌రెడ్డి బుధవారం బోయిగూడలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. నర్సింగరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకుని సాధారణ జీవనంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి విలేఖరి వి.జె. శేషగిరిరావు పాల్గొన్నారు.

## ఇంటింటికీ మొక్కల పంపిణీ



చిట్యాల, నల్లగొండ : జూలై 08(మెట్రో ఉదయం):
వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఆరెగూడెం గ్రామంలో ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జుంజు రాజు, వార్డు సభ్యురాలు సాపిడి అనిత అశోక్, గ్రామస్తులు లడే రాములు, బేబిరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తన పాటలతో ప్రజల్లో చైతన్యం నింపిన మహమ్మద్ నిస్సార్

- ఘనంగా నివాళులు అర్పించిన ప్రజానాట్యమండలి




మేడిపల్లి జూలై 8(మెట్రో ఉదయం)
తెలంగాణ ప్రజానాట్యమండలి ముద్దుబిడ్డ మహమ్మద్ నిస్సార్ ఆరవ వర్ధంతి సందర్భంగా పీర్జాదిగూడలోని బస్ డిపో వద్ద తెలంగాణ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా తెలంగాణ ప్రజానాట్యమండలి కార్యదర్శి వెంకటాచారి మాట్లాడుతూ భౌతికంగా నిస్సార్ మనకు దూరమైన ఆయన రాసిన వేలాది పాటలు ప్రజలలో బతికే ఉన్నాయని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీర తెలంగాణ రగిలే విప్లవాల కిల్లరా. పండు వెన్నెలలోన పేదలు వేసుకున్న గుడిసెల కోసం రండిరా మాయన్నో లెండిర కూలన్న.. ఇట్లాంటి పాటలు వేలాదిగా రాసి ప్రజల్లో ఉత్తేజాన్ని నింపిన నిస్సార్ కి జోహార్లు తెలిపారు. ప్రజానాట్యమడలి అధ్యక్షురాలు ప్రమీల మాట్లాడుతూ శిక్షణా తరగతులలో అనేక పాటలు మాటలు ఆటలు నేర్పించిన నిసారన్నకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, సిపిఐ కార్యవర్గ సభ్యులు జంగిడి లక్ష్మి, బీసీ సంఘం అధ్యక్షులు బాపిరాజు, రమా, తార, నరసమ్మ, ఇస్తారి, సైదమ్మ, సోమరాజు, అండాలు, సరిత, భూతం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి రూ.25 వేల విరాళం..


- అభివృద్ధికి అండగా ఉంటామని ర్యాల సోదరుల హామీ



సికింద్రాబాద్, జులై 08 (మెట్రోఉదయం)
మెట్టుగూడ డివిజన్‌లోని దూదిబావి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి ర్యాల ఆదవయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 25,000 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రతినిధులు సాయి తో పాటు ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందించారు. ఈ సందర్భంగా ర్యాల మహేందర్ యాదవ్, ర్యాల రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు దేవాలయ అభివృద్ధికి కూడా ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. వారి సేవా భావాన్ని దేవాలయ ప్రతినిధులు, కమిటీ సభ్యులు అభినందిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి అందించిన ఆర్థిక సహాయం అభినందనీయమని పేర్కొన్నారు.

## స్పందనకు వందనం..

- మెట్రో ఉదయం వార్తతో కదిలిన అధికార యంత్రాంగం




జగిత్యాల, జూలై 8, (మెట్రో ఉదయం:)
మెట్రో ఉదయం దిన పత్రికలో మంగళవారం ప్రచురితమైన రహదారులు వెంట చెట్లు నాటడానికి హద్దులు నిర్ణయించాలి అనే శీర్షికన వెలువడిన వార్త కు స్పందించిన జిల్లా అధికారులు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయగా, జగిత్యాల రూరల్ మండల ఎంపిడివో వారి పరిధిలోని 29 గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సంబంధిత క్లస్టర్ ఏ ఈ లకు ఆయా గ్రామాల సర్పంచులను సమన్వయం చేసుకుని రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటుటకు హద్దులు నిర్ణయించుకోవాల్సిందిగా ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మెట్రో ఉదయం పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.




## ఉప్పల్ ట్రాఫిక్ ఏసీపీ ప్రత్యేక డ్రైవ్

- ఏఎస్‌రావునగర్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు.. నో పార్కింగ్‌లో వాహనాలపై కేసులు




కాప్రా, జూలై 8 (మెట్రో ఉదయం):
మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్-2 పరిధిలోని ఉప్పల్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ కె. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం రాధిక ఎక్స్ రోడ్డు నుంచి ఏఎస్‌రావునగర్ మీదుగా కెనరా జంక్షన్ వరకు ప్రత్యేక ట్రాఫిక్ అమలు డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుట్‌పాత్‌లను, ప్రధాన రహదారిని ఆక్రమించిన అక్రమ నిర్మాణాలు, వ్యాపారాలను తొలగించారు. అలాగే నో పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలు నిలిపిన వారిపై, రహదారిపై అక్రమ పార్కింగ్‌కు పాల్పడిన వాహనదారులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేశారు. ఏసీపీ సంపత్ కుమార్ ఫుట్‌పాత్ వ్యాపారులు, వాణిజ్య సంస్థల యజమానులతో మాట్లాడి వెంటనే ఆక్రమణలను తొలగించాలని, ప్రధాన రహదారిపై అక్రమ పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని సూచించారు. వినియోగదారులు, సందర్శకులు కూడా రాకపోకలకు ఆటంకం కలిగించేలా వాహనాలను నిలపకుండా చూడాల్సిన బాధ్యత వ్యాపార సంస్థల యజమానులదేనని స్పష్టం చేశారు. వాణిజ్య సంస్థల యజమానులు తమ దుకాణాల ముందు లేదా ప్రధాన రహదారిపై, ముఖ్యంగా నో పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలు నిలిపేందుకు అనుమతించవద్దని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. అలాగే ఫుట్‌పాత్ వ్యాపారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫుట్‌పాత్‌లు లేదా రహదారులను ఆక్రమించవద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యల నివారణ, ప్రజల భద్రత కోసం ఇలాంటి ప్రత్యేక తనిఖీలు గురువారం నుంచి నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో డెల్టా-1, డెల్టా-2 సిబ్బందితో పాటు ఎస్‌ఐలు, కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిలకలగూడలో ఇంటి తాళం పగులగొట్టి చోరీ చేసిన నిందితుడు అరెస్ట్



సికింద్రాబాద్, జూలై 08 (మెట్రోఉదయం)
చిలకలగూడ పోలీసులు ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న ఓ నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి కొంత దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. బీడల్ బస్తీ సమీపంలోని టీఆర్‌టీ క్వార్టర్స్‌లో నివాసముంటున్న బబ్బూర్ శివ గౌడ్ ఫిర్యాదు మేరకు క్రైం నెం.327/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదుదారుడు జూలై 5న కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల్‌కు వెళ్లి, జూలై 6న ఇంటికి తిరిగి వచ్చేసరికి ప్రధాన తలుపు తాళం పగులగొట్టి ఉండగా, రూ. 15 వేల నగదు, బంగారు చెవిపోగులు, బంగారు గొలుసు అపహరించినట్లు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా సేకరించిన ఆధారాలు, విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తమ్మిశెట్టి రాజు (25)ను అదుపులోకి తీసుకొని విచారించగా, చిలకలగూడతో పాటు వరసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఇదే తరహా చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన బంగారు ఆభరణాల్లో ఎక్కువ భాగాన్ని విక్రయించి, వచ్చిన నగదును వ్యక్తిగత ఖర్చులు, అప్పులు తీర్చేందుకు వినియోగించినట్లు వెల్లడించాడు. నిందితుడి వద్ద నుంచి ప్రస్తుత కేసుకు సంబంధించిన రూ. 1,000 నగదు స్వాధీనం చేసుకోగా, మరో రెండు బంగారు ఉంగరాలు వరసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుకు సంబంధించినవిగా పోలీసులు గుర్తించారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, రిమాండ్‌కు పంపారు. మిగిలిన దొంగిలించిన సొత్తు స్వాధీనం చేసుకోవడం, ఇతర కేసుల్లో నిందితుడి ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సందర్భంగా చిలకలగూడ ఎస్‌హెచ్‌వో వి. రామకృష్ణ ప్రజలు ఇళ్లను ఖాళీగా వదిలి వెళ్లే సమయంలో తలుపులు, తాళాలు భద్రంగా వేసి, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్-100/112కు సమాచారం అందించాలని సూచించారు.

## శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలు అందజేసిన సర్పంచ్



రాయికల్ జులై 8 :
రాయికల్ మండలం అయోధ్య గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు చిట్యాల మానస సురేష్ ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలు అందజేసిన సర్పంచ్ సిరిపురం లక్ష్మీ గంగాధర్ ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ చొప్పదండి తిరుపతి, కార్యదర్శి కళ్యాణ్, కారోబార్ తదితరులు పాల్గొన్నారు

# మహిళోదయం

## "సంఘీభావం"

9581419999
ఉదయం జాతీయ తెలుగు దిన పత్రిక
WWW.METROUDYAM.COM

అయిదు వేళ్ళు కలిస్తేనే
అగును అద్భుతాల పిడికిలి
ప్రజలందరికీ అన్నంపెట్టే రైతన్నది
ఒంటరిపోరైతే ఎలా మరి?
వ్యాపారస్తులకుండే ఐకమత్యం
రైతన్నలందరికీ తప్పనిసరి
ఐక్యత అవగాహనలతోనే
విజయం అగును ఖరారు

నచ్చిన పంటనే పండించు సోదరా!
నేలను గమనించి ఎంచుకో అన్నా!
అత్యాశతో వాణిజ్యపంటల సాగుకై
బతుకును అమ్మకానికి పెట్టకు
అన్నదాతా!
పురుగులమందును పంటకే
వాడుకో!
నీ ప్రాణాలబలి కోసం కాదని
గుర్తుంచుకో!
మన్ను నుండి అన్నాన్ని సృష్టించే
రైతన్నా

ప్రాణాన్ని మట్టిలో కలపాలనే ఆలోచన
మానుకో!

ఇకనైన మేలుకో! నీ అవకాశాలు
తెలుసుకో!
జరుగుతున్న మార్పులు గమనించు!
నచ్చకుంటే వ్యతిరేకంగా ఉద్యమించు!
సాటి రైతులతో సమైక్యతాబాటన సాగిరా!
దేశానికి వెన్నెముకవు నువ్వు
భూమిపుత్రా!
నా 'పెన్నె'ముకతో నీకు 'సంఘీభావం'
తెలుపుతా!




వల్లాల
విజయలక్ష్మి(గెజిటెడ్
ప్రధానోపాధ్యాయిని)
ఆలేరు(టౌన్ & మం.)

## తెలుగు జ్ఞానకాంతి ??

9581419999
ఉదయం జాతీయ తెలుగు దిన పత్రిక
WWW.METROUDYAM.COM

అమ్మ మమతలమధువులు
అమృత పలుకులు తెలుగు...

ఉషోదయ కిరణం ప్రతి అక్షరం,
వెన్నెల తాపడం ప్రతి పదం...

సంద్రంలోని వింతల అద్భుతమే తెలుగు,
ఆకాశంలోని తారల ప్రకాశమే తెలుగు.

విరచించినా, రచించినా,
స్మరించినా, భాషించినా,
తేనెలూరే మధుర భాష తెలుగు.

"దేశభాషలందు తెలుగు లెస్స" అని
శ్రీకృష్ణదేవరాయలు కొనియాడిన
మధుర మకరందమే తెలుగు...

అన్య భాషలను నేర్చినా,
తనమాతృభాషలో ప్రావీణ్యం
పొందినవాడే
ఘనశిఖరాలను అధిరోహించగలడు.

ఏ భాషలో ఉంది పద్య కౌశలం
తెలుగు పద్యం ధ్వనించిన
మనసుకు ఆనందాన్ని దేహానికి
ఆరోగ్యాన్ని అందించును.

అమ్మ ప్రేమను ఆస్వాదిస్తూ,
అమ్మ లాలనను మననం చేస్తూ,
ఈ తరానికి మనభాషను
అమృతంలా అందించాలి.

చదవాలి ...చదివించాలి...
తెలుగును శిఖరాగ్రానికి చేర్చిన
మహానుభావుల చరిత్రలను
తెలుసుకోవాలి.

పసితనంలోనే అక్షర విలువను
హృదయానికి చేరవేస్తే,
పిల్లలు పుష్పించి పరిమళ
సుమాలై,కీర్తిశిఖరాలను చేరుతారు.

తెలుగు మనఊపిరి...
తెలుగు మన గౌరవం...
తెలుగు వెలిగితేనే
వెలుగుతుంది మన
సంస్కృతి సౌరభం...

తెలుగును నేర్పండి...
తెలుగును గౌరవించండి...
తెలుగులోనే సంతకం చేయండి...



ఆలపాటి వారి అమ్మాయి సత్యవతి

ఊరు : విజయవాడ

## "ఇది తాతల నాటి యుగం కాదు "

9581419999
ఉదయం జాతీయ తెలుగు దిన పత్రిక
WWW.METROUDYAM.COM

ప్రపంచం మొత్తం తిరిగినా మనం
గ్రహించవలసింది ఒక్కటే...
గెలిచిన కథలు,ఓడిన గాథలు నుండి
పాఠాలు నేర్చుకోవాలి,
నిరంతర సాధనకు మించిన ఆయుధం
మరొకటిలేదని తెలుసుకోవడం తోపాటు
సాధనతో నీజీవితాన్ని మరింతగా
మెరుగుపరచుకో
ఎలాంటి కల్మషం లేకుండా బ్రతకడానికి
ఇది తాతల నాటి యుగం కాదు...
ప్రస్తుతం ఈ ప్రపంచం నకిలీ మనుషులు
తిరుగున్న యుగం..
ఎదుటివారి యాక్షన్ బట్టి..
మన రియాక్షన్ ఉండాలి,
లేదంటే మనం బ్రతకడం కష్టం,
చెప్పుడు మాటలకు ధర్మరాజే
మోసపోయాడు,
ఇక నువ్వెంత,నేనెంత..?
ఈలోకంలో నటించే మనుషులే
ప్రశాంతంగా ఉన్నారు...
నటించడం రాక ప్రేమాభిమానాలు
పెంచుకున్న వాళ్ళు
పిచ్చివాళ్ళలా మిగిలిపోతున్నారు,
స్థాయికి వించి
ఆలోచించవచ్చు గాని
స్థాయిని మించిన ఖర్చు మాత్రం చేయకు
కష్టం వచ్చిన,రోగం వచ్చినా..
మన వైపు కన్నెత్తి కూడా చూడదు
ఈ సమాజం గుర్తు పెట్టుకో"



రచన :రాయవరపు సరస్వతి

చోడవరం,అనకాపల్లి జిల్లా

# సాహితీ కవనం

## దవాఖానకే జరం అచ్చింది!

9581419999
ఉదయం జాతీయ తెలుగు దిన పత్రిక
WWW.METROUDYAM.COM

దవాఖానకే జరం అచ్చిందంట... అందుకే పేషెంట్లు వణుకుతున్రు!
గేటు దాటగానే జబ్బు తగ్గుడు కాదు... ఓపిక మొదలైతది.
గోడలు చూస్తే సున్నం కాదు, చరిత్ర కనిపిస్తది.ఫ్యాన్లు తిరుగుతయ్... గాలి మాత్రం రానంటది!
కుర్చీలు కూసుంటే ఇరిగిపోతామేమో అని భయపడుతయ్.బెడ్లు పేషెంట్లను మోస్తున్నయో బాధను మోస్తున్నయో అర్థం కాదు.
కిటికీలు తెరిస్తే గాలి కాదు, దుమ్మే దోమలు వస్తయి.
మందుల కంటే "రేపు రా" అన్న మాటే జప్పన దొరుకుతది.
వరుసలో నిలబడితే జబ్బు మరిచిపోతం ఓపికే ఐతే మస్తుగా పెరుగుతది.డాక్టర్ని కలవడం అంటే లాటరీ తగిలినట్టే.
అటెండర్లు ఒక వైపు,
పేషెంట్లు ఇంకో వైపు, గందరగోళమే గందరగోళం.
పైకాన చూసాక ఇంకో జబ్బు రాకపోతే అదే గొప్ప.
గోడల పగుళ్లు కూడా "నన్నెవరు చూసుకుంటరు?" అంటున్నయ్.
దవాఖానకే సలైన్ పెట్టాలేమో అనిపిస్తది.
ఒక పెరాసిటమాల్ టాబ్లెట్ భవనానికే వేయాలేమో!
అయినా అక్కడ పని చేసే డాక్టర్లు, స్టాఫ్ మాత్రం ప్రాణం పెట్టి చూసుకుంటరు.
వాళ్ల సేవకు జోహార్లు.
దవాఖాన బాగుంటే చికిత్స సగం అయినట్టే.
ముందు దవాఖాన జరం తగ్గితే మంచిగుండు,రోగం సంగతి దేవుడెరుగు.

కొత్త విరిత

## ఏయే అనారోగ్య సమస్యలు ఉన్నవారు చియా విత్తనాలను తీసుకోకూడదు..

చిన్నగా ఉన్నప్పటికీ చియా గింజలు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. ఆరోగ్యకరమైన డైట్‌లో భాగంగా వీటిని తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. చియా గింజల్లో ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియతో పాటు జీర్ణవ్యవస్థ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. వీటిలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి వాపును తగ్గించడంలో సహాయపడతాయి. చియా గింజలు నీటిని తమ బరువుకు 10-12 రెట్లు వరకు పీల్చుకుంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. అలాగే ఎక్కువసేపు పొట్ట నిండిన భావన కలిగించి బరువు నియంత్రణకు కూడా సహాయపడతాయి.

### మింగడంలో ఇబ్బంది ఉంటే..

అయితే చియా గింజలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ ఇవి అందరికీ సరిపోవు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని జాగ్రత్తగా తీసుకోవాలి లేదా పూర్తిగా నివారించడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఎటువంటి సమస్యలతో బాధపడే వారు చియా గింజలు తీసుకునే విషయంలో జాగ్రత్త వహించాలో ఇప్పుడు తెలుసుకుందాం. చియా గింజలు నీటిలో నానబెట్టినప్పుడు పరిమాణంలో పెరుగుతాయి. మింగడంలో ఇబ్బంది ఉన్నవారికి లేదా ఆహార నాళం సన్నగా ఉన్నవారికి ఇవి ప్రమాదకరంగా మారవచ్చు. అలాగే పొడిగా తింటే అరుదుగా ఆహారనాళం బ్లాక్ అయ్యే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఎప్పుడూ ముందుగా నీటిలో నానబెట్టే తినాలి..

## బ్లాక్ హెడ్స్ సమస్య ఉన్నవారు ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించాలి..!

చాలా మంది ఎదుర్కొనే వివిధ రకాల చర్మ సమస్యల్లో బ్లాక్‌హెడ్స్ కూడా ఒకటి. ఇది చాలా సాధారణమైన చర్మ సమస్య అని చెప్పవచ్చు. ఆయిల్ చర్మం ఉన్న వారిలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. సాధారణంగా ముక్కు, గడ్డం, నుదురు ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. చర్మపు రంధ్రాలు అధిక ఆయిల్, మృత కణాలు, ధూళితో మూసుకుపోయినప్పుడు బ్లాక్‌హెడ్స్ ఏర్పడతాయి. వైట్‌హెడ్స్‌లా కాకుండా బ్లాక్‌హెడ్స్ చర్మం పైభాగంలో ఓపెన్‌గా ఉంటాయి. రంధ్రాల్లో చిక్కుకున్న పదార్థం గాలిలోని ఆక్సిజన్‌తో ప్రతిచర్యకు లోనై నలుపు రంగులోకి మారుతుంది. ఈ పరిస్థితిని వైద్యపరంగా "ాఃెఅవ అని అంటారు. తీవ్రమైన బ్లాక్‌హెడ్స్ తో బాధపడే వారు తప్పకుండా చర్మ వైద్యులను సంప్రదించాల్సి ఉంటుంది. అయితే కొన్ని సహజ చిట్కాలను ఉపయోగించి కూడా బ్లాక్ హెడ్స్ ను తొలగించుకోవచ్చు. బ్లాక్‌హెడ్స్ ను తగ్గించే కొన్ని సహజ చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### తేనె, నిమ్మరసం మాస్క్..

తేనె, నిమ్మకాయ మాస్క్ ను ఉపయోగించి బ్లాక్ హెడ్స్ ను తొలగించుకోవచ్చు. తేనెలో సహజ యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. నిమ్మకాయలో మృదువైన ఎక్స్‌ఫోలియేటింగ్ ఆమ్లాలు ఉంటాయి. ఇవి మృత చర్మ కణాలను తొలగించడంలో సహాయపడతాయి. ఈ మాస్క్ ను తయారు చేసుకోవడానికి ఒక టీ స్పూన్ తేనెలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రాంతాల్లో సున్నితంగా రాయాలి. దీనిని 10-15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. ఈ మాస్క్ చర్మ రంధ్రాలను శుభ్రపరచి ఆయిల్ పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది. అయితే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు నిమ్మరసాన్ని జాగ్రత్తగా ఉపయోగించాలి. అలాగే ముఖానికి ఆవిరి పట్టడం ద్వారా రంధ్రాల్లో చిక్కుకున్న మలినాలను తొలగిపోతాయి. నీటిని మరిగించి, ముఖానికి సురక్షిత దూరంలో 5 నుంచి 10 నిమిషాలు ఆవిరి తగిలేలా ఉండాలి. వేడి వల్ల చర్మం మృదువుగా మారి రంధ్రాలు తెరుచుకుంటాయి. తర్వాత మృదువుగా ముఖం శుభ్రం చేసుకోవడం వల్ల బ్లాక్‌హెడ్స్ తొలగిపోతాయి. అయితే ఎక్కువసార్లు స్టీమ్ చేయడం చర్మానికి ఇబ్బంది కలగవచ్చు.

## చివరి లేఖ

9581419999
ఉదయం జాతీయ తెలుగు దిన పత్రిక
WWW.METROUDYAM.COM


ఆహ్లాదకర సాయం సమయం
పక్షులు గూటికి చేరే వేళ
ఉద్యోగ బాధ్యత నుండి ఇంటికి చేరిన నాకు రంగుల
రెపరెపలతో పోస్ట్ బాక్స్ లో
దొరికిన ప్రేమలేఖ.. ఆ లేఖ లోని భావాలు ఇంద్రధనస్సు పల్లకిలో ఊరేగే ఉజ్వల భవిష్యత్తు.. నా మనసు సాగర తరంగంలా ఉప్పెంగి ఉగ్రూతలూగింది... అందమైన ఆ లేఖ ద్వారా పరిచయమయ్యాడు అజాంక్య... నాకు ఎంతో ఇష్టమైన పేరు.. సుందర రూపంతో ఊహా లోకంలో విహరించసాగాడు... ప్రతి దినం కలల కౌగిలిలో పరవశిస్తూ లేఖా ప్రయాణం ప్రారంభించాం... ప్రతిరోజు ఒక లేఖ అజాంక్యకు అజాంఖ్య నుండి నాకు ఒక లేఖ..... వెన్నెల ఉయ్యాలలో ఊగాము. ప్రత్యక్షంగా ఒకరిని ఒకరు చూసుకోకపోయినా
ఒకే ప్రాణంగా మనసులు కలిసాయి
భవిష్యత్తు బాటలతో ఊహ ప్రపంచం సృష్టించుకున్నాం. కాశ్మీర్ సరిహద్దుల్లో పహారా కాస్తున్న సైనిక అధికారి తను
దేశ రాజధానిలో ఉద్యోగిని నేను....
చరవాణిలో చిరునవ్వుల పరిచయంతో చిరకాల బాంధవ్యాన్ని బంధించుకున్నాం... భవిష్యత్తులకు బంగారు బాట వేసుకున్న... కార్గిల్ యుద్ధ సమయం... అయినా లేఖలు రాస్తూనే ఉన్నాడు.
కలలో కూడా ఊహించని
లేఖ. అదే చివరి లేఖని
అనుకోలేదు... విధి నాజీవన సహచరుని దూరం చేస్తుందని ఊహించలేదు.. ఊహించని వాస్తవాలే నిజాలు...
తను పాకిస్తాన్ బార్డర్లో శత్రువులతో పోరాటానికి
వెళుతున్నానని విజయం వరించి క్షేమంగా తిరిగి వస్తానని ధైర్యం కోల్పోకుండా నా కోసం నిరీక్షించమంటూ అజాంఖ్య రాసిన ఆఖరి లేఖా సారాంశం...
నా చేతిలో అజాంక్యలేఖ
నా కళ్ళలో కన్నీటి వర్షం..
నాటి నుండి నేటి వరకు
అజాంక్యలేఖను నాతోనే
నడిపిస్తూ అతని కోసం నిరీక్షిస్తున్నాను...



శ్రీమతి సత్య వీణ మొండ్రేటి హైదరాబాద్

## జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండి సరిగ్గా పనిచేయాలంటే..

- ఈ ఆహారాలను రోజూ తీసుకోవాలి..



ఫైబర్ శరీరానికి చాలా అవసరం. జీర్ణవ్యవస్థకు ఫైబర్ ఒక రాజు వంటిది అని చెప్పవచ్చు. కానీ అన్ని ఫైబర్‌లు ఒకేలా ఉండవు. ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరంతో పాటు అజీర్తి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కనుక కడుపుకు ఇబ్బంది లేకుండా, కడుపు ఉబ్బరం రాకుండా, శరీరానికి స్థిరమైన శక్తిని ఇచ్చే అధిక ఫైబర్ ఉన్న స్నాక్స్ తీసుకోవడం మంచిది అని వైద్యులు చెబుతున్నారు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు చాలా మందిలో సాధారణంగా కనిపిస్తాయి. అలాంటి వారు ఈ స్నాక్స్ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అమెరికన్ డైటరీ గైడ్‌లైన్స్ ప్రకారం, రెండు సంవత్సరాల పైబడిన వ్యక్తులు రోజుకు తీసుకునే ప్రతి 1,000 కేలరీలకు సుమారు 14 గ్రాముల ఫైబర్ తీసుకోవాలి. 12 నెలల నుంచి 23 నెలల మధ్య ఉన్న పిల్లలకు రోజుకు 19 గ్రాముల ఫైబర్ ఇవ్వాలి. ఫైబర్ ఆరోగ్యానికి చాలా అవసరం అయినప్పటికీ, అధిక ఫైబర్ ఉన్న ప్రతి ఆహారం సులభంగా జీర్ణం అవ్వాలని లేదు. కనుక తరచూ కడుపు ఉబ్బరం వంటి సమస్యలతో బాధపడే వారు జీర్ణ ఆరోగ్యానికి సహాయపడే విత్తనాలు, గింజలు, సంపూర్ణ ధాన్యాలు, పండ్లు తీసుకోవడం మంచిది. ఫైబర్ అధికంగా ఉండడంతో పాటు కడుపు ఉబ్బరాన్ని తగ్గించి జీర్ణ వ్యవస్థకు మేలు చేసే కొన్ని ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### విత్తనాలు, గింజలు..

గుమ్మడికాయ గింజలు, సబ్జా గింజలు, పొడి చేసిన అవిసె గింజలు, చియా గింజలు వంటి వాటిలో ఫైబర్ అధికంగా ఉండడంతో పాటు వీటిని తీసుకోవడం వల్ల పొట్ట ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. అలాగే కొన్ని రకాల గింజల్లో ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ సులభంగా జీర్ణమవుతాయి. వాల్‌నట్స్, డ్రై రోస్టెడ్ పల్లీలు, మఖానా వంటివి సులభంగా జీర్ణమవ్వడంతో పాటు వీటిలో ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. అలాగే బటర్, నెయ్యి వంటివి వేయకుండా ఎయిర్ పాప్ చేసిన పాప్ కార్న్ వంటి స్నాక్స్ కూడా తీసుకోవచ్చు. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉండడంతో పాటు సులభంగా జీర్ణమవుతాయి. అదే విధంగా స్ప్రౌటెడ్ బ్రెడ్, సవర్డో బ్రెడ్, స్టీల్-కట్ ఓట్స్ వంటి సంపూర్ణ ధాన్యాలతో చేసిన ఆహారాలు కూడా జీర్ణవ్యవస్థకు అనుకూలంగా ఉండడంతో పాటు శరీరానికి ఎక్కువసేపు శక్తిని అందిస్తాయి. టెంపెహ్, ఫర్మ్ లేదా ఎక్స్‌ట్రా-ఫర్మ్ టోఫు వంటి మొక్క ఆధారిత ప్రోటీన్ ఆహారాలు సంతృప్తికరమైనవి. ఇవి తక్కువ ఉబ్బరాన్ని కలిగిస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే డైట్‌తో కలిపి తింటే కడుపుకు తేలికగా ఉంటుంది.

### పండ్లు, కూరగాయలు..

ఇక పండ్లు, కూరగాయలు సులభంగా జీర్ణం అవ్వడంతో పాటు అధిక ఫైబర్ ను కలిగి ఉంటాయి. ఉడికించిన క్యారెట్, బ్లూబెరీస్, స్ట్రాబెరీస్, రాస్ప్‌బెరీస్, కివీ పండు, ఆరెంజ్, మాండరిన్, కొంచెం పచ్చగా ఉన్న అరటిపండు, బొప్పాయి వంటి ఆహారాలు సులభంగా జీర్ణమవ్వడంతో పాటు కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. ఇటువంటి ఆహారాల్లో ఫైబర్ ఎక్కువగా ఉండడంతో పాటు పొట్టకు కూడా తేలికగా ఉంటాయి. కడుపు ఉబ్బరంతో పాటు ఇతర జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడే వారు సులభంగా జీర్ణమవ్వడంతో పాటు ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలను గట్ ఫ్రెండ్లీ స్నాక్స్ ను ఎంచుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# ఉదయం కవితోదయం

# సాహితీ కవనం

## సంకల్ప సిద్ధి

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

మొక్కవోని ధైర్యము,
మంచి ధృఢనిశ్చయము,
అపరిమిత ఆత్మబలము,
అచంచలమైన ఆత్మవిశ్వాసము,
సంకల్పానికి సాక్ష్యాలు,
సాటిలేని విజయానికి సోపానాలు!

సమున్నత సామర్థ్యాలతో,
అంతులేని ఆకాంక్షలతో,
ప్రతికూల పరిస్థితులను సైతం,
సంకల్పంతో సానుకూలంగా
మలుచుకో,
సాటిలేని గౌరవాన్ని సంపాదించుకో!

సంకల్ప బలం నీ వెంటుంటే,
ఆర్థిక అడ్డంకులను అధికమించనూ
గలవు,
సామాజిక సవాళ్ళను స్వీకరించనూ
గలవు,
వ్యక్తిగత సౌకర్యాలను త్యాగం
చేయనూ గలవు,
వైఫల్యాలను తట్టుకోనూ గలవు!

సంకల్ప సిద్ధి ఉన్నోడు
కష్ట కాలంలో కూడా,
ఇష్ట మార్గాన్ని ఎంచుకొంటాడు,
విజయ తీరాలకు చేరుకొంటాడు,
తన జీవితాన్ని విరచించుకొంటాడు!

నీ సంకల్పం గట్టిదైతే
నువు కన్న కలలు సాకారం చేస్తావు,
నూతన సంస్కరణలకు
ఆద్యుడవుతావు,
దేశ భవితకు ఆధారభూతం
అవుతావు!



వెంకటేశ్వర్లు కొక్కంటి,
తెలుగు ఉపాధ్యాయులు,
ఏ.పి.మోడల్ స్కూల్,
దుత్తలూరు, నెల్లూరు జిల్లా.

## విషవృక్షం

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

వలస పాలకులు వెదజల్లిన విష
విత్తనాలు,
మతం ముసుగులో "ఆచారం"
అనే రక్షణ కవచం వేశాయి.

వేర్లు భూమి లోతులకు, కొమ్మలు
ఆకాశానికి.
బెరడంతా "భక్తి" అనే మందపు
పొట్టు,
ఆకులన్నీ "ఓర్చుకో" అనే
నినాదాలు,
పూతంతా "పుణ్యం" అనే
మాటలు,
కాయలన్నీ "కర్మ" అనే విషపు
విత్తనాలు.

ఈ చెట్టు నీడలోనే పుట్టాం, ఈ
చెట్టు కాయలు తిని పెరిగాం.
అందుకే విషం రుచి మనకు
తీపిగా తెలిసింది.

నీ చెమటను "పూర్వజన్మ
పాపఫలం" అన్నారు,
నీ శ్రమను "లలాట లిఖితం"
అని రాశారు,
నీ కష్టాన్ని "కర్మసిద్ధాంతం" అని
రుద్దారు,
నీ ఆకలిని "దైవపరీక్ష" అని
చాటారు,
నీ ఓటమిని "దేవుని చిత్తం" అని
తీర్పిచ్చారు,
నీ బానిసత్వాన్ని "విధిరాత" అని
మభ్యపెట్టారు.

అడుగడుగునా అడ్డంకులు,
మనిషి మనుగడకు ముళ్ల
కంచెలు.
ప్రశ్నిస్తే "పాపం" అని
అంటగడుతున్నారు,
తిరగబడితే "నాస్తికుడు" అనే
ముద్ర వేస్తున్నారు.

ఈ వృక్షం పెరగడానికి నీ
మౌనమే ఎరువు,
ఈ చెట్టు నిలబడటానికి నీ
భయమే ఆధారం,
ఈ మొక్క ఫలించడానికి నీ
లొంగుబాటే నీరు.


విషవృక్షం కూలిపోనిదే...
మానవత్వం నిలబడదు.
మనిషి జన్మకు సార్థకత ఉండదు.



రచన: ఆనగల్లు మునిరత్నం
పూతలపట్టు, చిత్తూరు
జిల్లా, ఆంధ్రప్రదేశ్ చరవాణి:
9963288544

## నరరూప రాక్షసుల అంతమెప్పుడు?

తెలిసి తెలియని వయస్సే
లోక స్వభావం తెలియని చిన్నారియే
మాయమాటలు చెప్పి మోసగించి
బలవంతాన తీసుకెళ్ళి
హోటల్ యాజమాన్యంతో కుమ్మక్కై
నరరూప రాక్షసుల కన్నా ఎక్కువగా
ముప్పై మంది పైగా అత్యాచారం చేసినపుడు
ఆమె పడిన నరకయాతన వర్ణనాతీతం
ఆమెలో మీ కన్న కూతురైన, తోడబుట్టిన చెల్లి అయినా కనబడలేదా
కామంతో కళ్ళు మూసుకున్న నరహంతకులను
వీధిలో నగ్నంగా తిప్పి
నడి రోడ్డులో ప్రజల ముందు ఉరితీయడమే అసలయిన శిక్ష
విజ్ఞులు ప్రాజ్ఞులు ఆలోచించండి
తప్పు చేస్తే దండన ఉంటుందన్న భయం
ఉంటేనే
దేశప్రగతి జరుగుతుంది..!



కవిమిత్ర, సాహిత్యరత్న ఆచార్య
అయ్యలసోమయాజుల ప్రసాద్

సెయింట్ లూయిస్ అమెరికా.

మణి పూసలు....చిరు
ప్రాసలు....(85)

## రాస్తానులే ఓ లక్ష....!

నాకేమో తెలియదు
నామది మాట వినదు
సెలయేటి సవ్వడుల వలె
కైత .... జాలువారదు...

"కల్లూరి" ల రాయలేను
"వంగరి" లా మెరియలేను
"వడిచర్ల"లా వడివడిగా
కవనములును అల్లలేను....

మీ ప్రోత్సాహం మధురము
మీ దీవెనే ఓ వరము
మాపై వుండాలి లే
మీదు ఆశీర్వచనము....

నేను రాయాలి పరీక్ష
మీరు చేయాలి సమీక్ష
పెద్దలందరి దీవెనతో
రాస్తానులే ఓ "లక్ష" .....



రచన :- పరిమి వేంకట
నారాయణ మేరీల్యాండ్ ..
అమెరికా 98484
32533

## ప్రజా కవి అచల యోగి

వరకవి సిద్ధప్ప

(జూలై 9 వరకవి సిద్ధప్ప 123 వ జయంతి సందర్భంగా వ్యాసం)

సాహిత్యానికి ఆధ్యాత్మికతకు పురిటి గడ్డ అయినా తెలంగాణ నేలపై నడయాడిన గొప్ప మనిషి వరకవి సిద్ధప్ప .సమాజంలోని మూఢత్వాన్ని కులవివక్షనుతన పద్యాల ద్వారా ఎండగట్టిన అచల తత్వవేత్త .లౌకిక జీవితంలో కుమ్మరవృత్తిని దైవంగా భావిస్తూనే అలౌకిక ఆధ్యాత్మిక శిఖరాలను అధిరోహించిన సిద్ధప్ప గారి జయంతి సందర్భంగా వారి సాహిత్యం పై వ్యాసం

పేదరికంలో వికసించిన
సాహితీ కుసుమం సిద్ధప్ప

సిద్ధప్ప వరకవి సామాన్య కుమ్మర కుటుంబంలో 1903 జూలై9న సిద్ధిపేట జిల్లా గుండారెడ్డి పల్లెల్లో లక్ష్మీ-పెద్ద రాజయ్య దంపతులకు జన్మించారు.
కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల ఆయన కేవలం ఏడవ తరగతి వరకే ఉర్దూ మీడియం లో చదువుకున్నారు. కాని ప్రకృతిని పరిశీలిస్తూ ప్రజా జీవితాన్ని ఆకలింపు చేసుకుంటూ స్వయంకృషితో తెలుగు సాహిత్యం జ్యోతిష్యం వాస్తు ఆయుర్వేదం యోగవిద్యలో అఖండ ప్రావీణ్యం సంపాదించారు.
తెలంగాణ వేమనగా కీర్తి
వరకవి సిద్ధప్ప తెలంగాణ వేమనగా కీర్తి పొందారు. భక్తకవి పోతులూరి వీరేంద్ర స్వామిని తండ్రిగా యోగివేమనను తాతగా భావిస్తూ వారి అడుగుజాడల్లో నడిచారు. సిద్ధప్ప వేమన వలెనే సమాజంలోని రుగ్మతలు ముక్కుసూటిగా సులభమైన శైలిలో విమర్శిస్తూ పద్యాలు రాశారు. అందుకే సాహిత్య చరిత్రకారులు ఆయనను తెలంగాణ వేమన అని పిలిచారు.

బహుగ్రంథ కర్త వరకవి సిద్ధప్ప
సిద్ధప్ప గారు కేవలం 17 ఏళ్ల ప్రయాణంలోనే రచనలు చేశారు. దాదాపు 40 పైగా గ్రంథాలు రచించారు .నిత్య జ్ఞానాలు స్తోత్రాలు కాలజ్ఞానాలు సుభాషితాలు ఆయన కలం
నుండి జాలువారినాయి .

అద్భుతమకుటం జ్ఞానబోధిని నాలుగు భాగాలుగా ఆయన రాసిన సిద్ధప్ప వరకవి విజ్ఞాన బోధిని అత్యంత ప్రజాధరణ పొందింది .

'వినుడి మాయప్ప సిద్ధప్ప విహితుడప్ప కనుడి కరమొప్ప కవికుప్ప కనకమప్ప "అనే మకుటంతో సాగే ఆయన పద్యాలు గ్రామీణ ప్రాంతాల్లో భజన సంకీర్తనల్లో మారుమోగేవి .
వేదాంతాన్ని సామాన్యుని చెంతకు చేర్చిన మహాకవి సిద్ధప్ప
నిగూఢమైన వేదాంతాన్ని సామాన్య మానవునికి అర్థమయ్యేలా సామాజిక అంశాలతో ముడిపెట్టి చెప్పడం సిద్ధప్ప గారి ప్రత్యేకత.

జాతీయ స్ఫూర్తి ప్రముఖుల ప్రశంసలు
భక్తి మార్గంలో ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం తపించారు. కాశీ యాత్ర సందర్భంలో మహాత్మా గాంధి బోధనలకు ప్రభావితం అయ్యారు .నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగావ్యతిరేకంగా స్వాతంత్ర సమరయోధుడిగా జాతీయభావాలను ప్రచారం చేశారు
.
సురవరం ప్రతాపరెడ్డి గారిచే ప్రశంసలు

ప్రముఖ పరిశోధకులు సురవరం ప్రతాపరెడ్డి గారు తమ ప్రసిద్ధ గోల్కొండ కవులు సంచికలో సిద్ధప్పను పరిచయం చేస్తూ "బ్రహ్మంగారి వంటి గురువు సిద్ధప్ప వంటి శిష్యులు లేరు" అని ప్రశంసించారు.
దేశ ప్రధానుచే ప్రశంసలు
అందుకున్న వరకవి సిద్ధప్ప
దేశ ప్రధానులుగా పనిచేసిన
లాల్ బహదూర్ శాస్త్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేత ప్రశంసలు మరియు సన్మానాలు అందుకున్న ఘనత సిద్ధప్పది.

బహుభాషా ప్రావీణ్యుడు
తెలుగు,హిందీ,ఉర్దూ,పార్శీ,ఇంగ్లీష్, సంస్కృతం భాషల్లో ప్రావీణ్యం సంపాదించారు. "గొప్పవాడనుకాదు. కోవిదుడనుగాను. తప్పులున్నను దిద్దుడి తండ్రులారా అని వినయంగా చెప్పుకున్నారు. జ్ఞానబోధిని,అశోక సామ్రాజ్యం,గోవ్యాఘ్ర సంభాషణ మొదలగు 40గ్రంథాలు రాశారు నిజామ్ నిరంకుశాన్ని ఎదిరించిన ధీశాలి. ఉపాధ్యాయ ఉద్యోగాన్ని ఊడగొట్టిన బెదరలేదు, కులమత బేధాలు సాంఘిక
మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా ఉద్యమించాడు

మూఢనమ్మకాల కు వ్యతిరేకంగా తన రచనలతో ఉద్యమాలు చేశారు . తన రచనల ద్వారా పామరులను పండితులను చైతన్య పరిచారు. సాహిత్యం జ్యోతిష్యం వాస్తు ఆయుర్వేదం సేవలు చేస్తూ మానసిక రుగ్మతలకు కౌన్సెలింగ్ ఇచ్చేవాడు. సాహిత్యములో కులాలకు మతాలకు అతీతంగా మానవీయ విలువలకు పెద్ద పీట వేశారు . భారత స్వాతంత్ర సంగ్రామం లో పాల్గొన్న సమర యోధులు భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ద్వారా సన్మానం పొందిన గొప్ప సాహితీ వేత్త సిద్ధప్ప .అనేకరచనలు బోధనలు చేశారనీ సజ్జన సాంగత్యం ఉండాలని, గురువులను గౌరవించాలనీ,సంసారిక జీవితం విడువరాదనీ, ఉన్నంతలో దానం చేయాలని, నిజాయితీ కలిగి ఉండాలని తెలిపారు. నేటికీ సిద్ధప్ప బోధనలు తత్వం ప్రపంచానికి సమాజానికి మార్గదర్శకంగ నిలవడం గమనార్హం. ఈయన సాహిత్యంను ప్రభుత్వం గుర్తించి సిద్ధప్ప గారి సాహిత్య స్ఫూర్తిని సమాజ హితాన్ని గౌరవిస్తూ వారి జ్ఞానబోధ పద్యాలను 9వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం తెలుగు పాఠ్యపుస్తకాల్లో చేర్చింది. తద్వారా నీటి తరానికి ఆయన తాత్విక చింతనఅందుతుందిఇంటర్మీడియట్, విశ్వ విద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా పెట్టడం అభినందనీయశీ సిద్ధప్ప గారి విగ్రహాలు జిల్లా మండల కేంద్రాలతో పాటు ట్యాంక్బాండ్ పై పెట్టాలి. అధికార భవనాలకు పేరు
పెట్టాలి.
సిద్ధప్ప సాహితీ అవార్డులు ప్రవేశపెట్టాలి
సిద్దప్ప పేరుతో అవార్డులు ఇవ్వాలని .సిద్ధప్ప వరకవి స్వస్థలం గుండారెడ్డి పల్లి లో సిద్ధప్ప వరకవి సాహితీ పరిశోధక కళాక్షేత్రం నెలకొల్పి సిద్ధప్ప బోధనలు సాహిత్యం తత్వం నేటి తరానికి అందించాలి .సిద్ధప్ప ఆశయాల సాధనకు కృషి చేయడమే నిజమైన సామాజిక నివాళి.


9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM



నేదునూరి కనకయ్యరాష్ట్ర అధ్యక్షులు
1)తెలంగాణ కుమ్మర సంఘం
880/20142)తెలంగాణ
ఎకనామిక్ ఫోరం3)మాజీ
కరెస్పాండెంట్ జస్టిస్
కుమారయ్య లా కాలేజీ
కరీంనగర్ 4)మాజీ ఎన్
ఎస్ ఎస్ అధికారి
5)సామాజిక ఆర్థిక
అధ్యయన వేదిక
హైదరాబాద్
9440245771!

## పూబాలల పొంకాలు

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM



సన్నజాజిలా వికసించు ---
సన్నని నవ్వులతో సౌందర్యాన్ని
చిందించు;
పరిమళపు పవనమై వీచి ---
ప్రతి క్షణాన్నీ ప్రేమగీతంగా మార్చించు॥

చామంతిలా వయ్యారాలు చూపు ---
చూపుల్లో చిలిపి చంద్రికలను నింపించు;
నిర్మల హృదయమై వెలిగి ---
చెలిమి చిగురులను చిరకాలం
కాపాడించు॥

మల్లెలా మత్తెక్కించు ---
మమతల మకరందాలను మనసున
నింపించు;
వెన్నెలవై వెలుగులు చిందించు ---
విరహాల చీకట్లను చిరునవ్వుతో
తరిమించు॥

మందారంలా మురిపించు ---
మధురానురాగాలను మదిలో మొలిపించు;
అరుణోదయ కాంతివై మెరిసించు ---
ఆశల ఆకాశాన్ని రంగులతో నింపించు॥

గులాబిలా మదిని తట్టు ---
గుండె గూటిలో గుసగుసల గీతమై
నిలిచిపో;
రేకుల్లాంటి సున్నితత్వంతో ---
ప్రేమరాగాలను పరవళ్లు తొక్కించు॥


ముద్దబంతిలా మైమరిపించు -
--
ముద్దు పలుకులతో మురిపాల
వర్షం కురిపించు;
బంగారు వెలుగులా విరబూసి
---
బ్రతుకంతా బంధాల
పండుగగా మార్చించు॥

కనకాంబరంలా కళకళలాడు ---
కలల లోకానికి కాంతుల హారమవు;
బంగారు ఉదయమై వెలిగి ---
బాధల మబ్బులను చిరునవ్వుతో
చెదరగొట్టు॥

సంపంగిలా సౌరభాలు వెదజల్లు ---
సన్నిధినంతా స్వర్గసీమగా మార్చివేయు;
ప్రేమ పరిమళమై పరవశింపజేసి ---
ప్రాణాల పల్లకిలో నిత్యం విహరింపజేయు॥

పూలన్నిటి పరిమళమై ---
ప్రేమకు ప్రాణవాయువై నిలిచిపో;
అందాలన్నీ ఒక్కటై ---
అనురాగ చంద్రికవై నా ఎదలో వెలిసిపో॥

సకలసుమాల సోయగమై ---
మమతల మాధుర్యమై మనసును హత్తుకో;
జీవితమనే పూలతోటలో ---
నిత్యవసంతమై నా
హృదయంలో విరిసిపో॥



గుండ్లపల్లి
రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం.

# చిత్రోదయం

## రాకాను వదులుకున్న ప్రీతి ముకుందన్



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీ ప్రాజెక్ట్‌గా సిద్ధమవుతోన్న ఈ చిత్రంలో నటించే అవకాశాన్ని ప్రీతి ముకుందన్ వదులుకున్నట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై అట్లీ స్పందించారు. 'హృదయం మురళి' సినిమా ట్రైలర్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. నేను ప్రీతి నటనకు పెద్ద అభిమానిని. నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రాకా'లో ఒక కీలక పాత్ర కోసం మొదట ఆమెనే సంప్రదించాను. అప్పటికే ఆమె బిజీగా ఉండటంతో మాకు డేట్స్ కేటాయించలేక పోయింది. దీంతో ఈ ప్రాజెక్టును ఆమె వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ప్రీతి రిజెక్ట్ చేసిన ఈ కీలక పాత్రను మలయాళ నటి ఫెమినా జార్జ్‌కు ఆఫర్ చేసినట్లు అట్లీ స్పష్టం చేశారు. ఆ పాత్రకు సంబంధించిన వివరాలను మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్‌గా ఉంచారు. 'కన్నప్ప'తో ఇండస్ట్రీకి పరిచయమైన ప్రీతి ముకుందన్ ఇటీవల 'బ్లాస్ట్'తో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు తమిళ రొమాంటిక్ కామెడీ 'హృదయం మురళి'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. జులై 10న విడుదల కానుంది.

## ఎమోషనల్ రొమాంటిక్ డ్రామా..హృదయ మురళి




కోలీవుడ్ యంగ్ హీరో అథర్వ మురళి, మలయాళ స్టార్ యాక్టర్ ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'హృదయం మురళి' . ఆకాష్ భాస్కరన్ దర్శకత్వంలో యూత్ ఫుల్ ఎమోషనల్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక యువకుడి జీవితంలో ఎదురయ్యే వన్-సైడెడ్ లవ్, భావోద్వేగాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. జీవితం ముందుకు సాగుతున్నా కొన్ని జ్ఞాపకాలు, భావాలు ఎప్పటికీ చెరిగిపోవనే పాయింట్ తో ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్, కాయదు లోహర్ కథానాయికలుగా నటిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ఎస్ దాదాపు 22 ఏళ్ల తర్వాత మళ్లీ నటుడిగా కనిపించడం విశేషం. అంతేకాకుండా ఈ సినిమాకు థమన్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను తెలుగులో అందిస్తుండగా, జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

## టాక్సిక్ నుంచి తబాహీ వీడియో సాంగ్ విడుదల




యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్' ఆగస్టు 26న విడుదల కానుండడంతో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. ఈ చిత్రంలో యశ్‌కు జోడీగా ఐదుగురు హీరోయిన్‌లు నటించిన విషయం తెలిసిందే. వీరిలో నదియా పాత్రలో కియారా అద్వాణీ కనిపించనున్నారు. యశ్ - కియారా మధ్య వచ్చే 'తబాహీ' వీడియో సాంగ్‌ను తాజాగా విడుదల చేశారు. గతంలో ఈ పాట పోస్టర్‌తో చిత్రబృందం ఆడియో విడుదల చేసింది. కొన్ని రోజులకే పాట, పోస్టర్‌పై విమర్శలు వచ్చాయి. కియారా కూడా ఈ పాటలోని బోల్డ్ సీన్స్ తగ్గించాలని రిక్వెస్ట్ చేశారంటూ వార్తలు వచ్చాయి. వీటిని ఆమె
కొట్టిపారేసినప్పటికీ పాట మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా ఈ పాట పూర్తి వీడియోను టీమ్ పంచుకుంది (ఓజీశిజీజీరతి లతిటıనీ బనీనిణ). ఇప్పటి వరకూ 'టాక్సిక్' నుంచి వచ్చిన అన్ని వీడియోల్లాగే ఇందులోనూ శృంగార సన్నివేశాలు ఉండడం మరోసారి చర్చకు దారితీస్తోంది. ఇక భారీ స్థాయిలో రానున్న ఈ చిత్రంలో హై-ఇంపాక్ట్ యాక్షన్ అవతార్‌లో యశ్ కనిపించనుండగా.. మునుపెన్నడూ చూడని పవర్‌ఫుల్ పాత్రల్లో అందాల భామలు నయనతార, రుక్మిణి వసంత్, తారా సుతారియా, హ్యూమా ఖురేషీ ఆకట్టుకుంటున్నారు.

## బాలీవుడ్ ఎంట్రీ ఉందంటున్న నందిని రెడ్డి



సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' మంచి వసూళ్లు రాబట్టింది. దీంతో దర్శకురాలు నందినికి బాలీవుడ్ నుంచి అవకాశాలు వస్తున్నాయి. త్వరలో తాను బాలీవుడ్‌లోకి అడుగుపెట్టే అవకాశం ఉందని ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించారు. రెండేళ్లు దిల్లీలో చదువుకున్నా. అప్పుడు చాలా హిందీ సినిమాలు చూసేదాన్ని. మంచి కథ కుదిరితే హిందీలో సినిమా చేస్తా. ఏ భాషలో చెప్పినా అది కథే కదా. త్వరలో ఒక డార్క్ సూపర్ నేచురల్ వెబ్‌సిరీస్ తీయబోతున్నా. అక్టోబర్‌లో షూటింగ్ మొదలుపెడతా. లైట్ హార్టెడ్ సినిమాల తర్వాత ఓటీటీలో కాస్త భిన్నంగా ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. తన తదుపరి ఫిల్మ్ 2027 ప్రారంభంలో ఉంటుందని వెల్లడించారు..

## వస్తున్నాం..కొడుతున్నాం.. 'లెనిన్' విజయంపై నాగార్జున ధీమా

'ఈ కథలో ఉండే బాధని అఖిల్ తన జీవితంలోనూ ఎదుర్కొన్నాడు. నేను నిర్మాతను కాబట్టి ఈ సినిమా గురించి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నా. షూటింగ్ టైంలోనే ఫుటేజ్ చూపించారు. ఇదొక గొప్ప సినిమా అవుతుందని అప్పుడే అనుకున్నా' అన్నారు అగ్ర నటుడు అక్కినేని నాగార్జున. ఆయన తనయుడు అఖిల్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'లెనిన్' ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకొస్తున్నది.మురళీకిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ పైవిధంగా స్పందించారు. 'నేను ఇంతగా ఇన్‌వాల్వ్ అయి చేసిన చివరి చిత్రం 'మనం'. అది నాన్న కోసం చేశాను. ఇప్పుడు నా కొడుకు కోసం 'లెనిన్' చేశాను.




## నవీన్ పోలిశెట్టి సినిమాకు తమిళ దర్శకుడు

ఈ సంక్రాంతికి 'అనగనగా ఒక రాజు' చిత్రంతో ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించారు హీరో నవీన్ పొలిశెట్టి. ఇది ఆయన కెరీర్‌లో రూ.100కోట్ల వసూళు సాధించిన తొలి సినిమాగా పేరు తెచ్చుకుంది. మైత్రీ మూవీ మేకర్స్ ఆయనతో ఓ సినిమా చేయబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు. అయితే ఇప్పుడాయన తదుపరి చిత్రం కోసం ఓ తమిళ దర్శకుడితో చేతులు కలుపుతున్నట్లు తెలిసింది. 'సైరన్' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన ఆంటోని భాగ్యరాజ్‌తో తను కలిసి పని చేయనున్నట్లు సమాచారం. దీన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ చిత్రంపై స్పష్టత వచ్చే అవకాశముంది.

# క్రీడోదయం

## క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లిన అర్జెంటీనా!

2026 ఫీఫా ప్రపంచ కప్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లేందుకు అర్జెంటీనా, ఈజిప్ట్‌ను 3-2 తేడాతో ఓడించింది. చివరి నిమిషాల్లో అర్జెంటీనా మ్యాచ్‌ను తమ వైపు తిప్పుకుంది. లియోనెల్ మెస్సీ, ఇతర అర్జెంటీనా ఆటగాళ్లు చివరి నిమిషాల్లో అద్భుతంగా ఆడారు. మహమ్మద్ సలాహ్ సారథ్యంలోని ఈజిప్ట్ జట్టు అర్జెంటీనా అభిమానులను ఉత్కంఠకు గురిచేసినా, సూపర్ 8లోకి వెళ్లడంలో విఫలమైంది. అర్జెంటీనా చివరిసారిగా 2018లో క్వార్టర్ ఫైనల్‌లో ఓడిపోయింది. 2026 ప్రపంచ కప్‌లో కూడా ఈజిప్ట్ మెస్సీ జట్టును ఓడించింది, కానీ లియోనెల్ మెస్సీ, క్రిస్టియన్ రొమెరో, ఎంజో ఫెర్నాండెజ్ అర్జెంటీనాను గెలిపించడంలో సహాయపడ్డారు. మ్యాచ్‌లో ఈజిప్ట్ తరఫున తొలి గోల్ 15వ నిమిషంలో యాసర్ ఇబ్రహీం చేసి జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. 67వ నిమిషంలో ముస్తఫా జికో రెండో గోల్ చేసి ఈజిప్ట్‌కు 2-0 ఆధిక్యాన్ని అందించాడు. 78వ నిమిషం వరకు ఈజిప్ట్ 2-0 ఆధిక్యంలోనే కొనసాగింది. ప్రపంచ కప్ వంటి అధిక ఒత్తిడి గల మ్యాచ్‌లలో గోల్స్ చేయడం కష్టం, కానీ 79వ నిమిషంలో క్రిస్టియన్ రొమెరో గోల్ చేయడంతో అర్జెంటీనా ఆశలు మళ్లీ చిగురించాయి. కేవలం నాలుగు నిమిషాల తర్వాత, లియోనెల్ మెస్సీ తన 21వ ప్రపంచ కప్ గోల్‌ను సాధించాడు. అయితే, అదే మ్యాచ్‌లో 19వ నిమిషంలో మెస్సీ పెనాల్టీని కోల్పోయాడు. ఆ క్షణంలో అక్కడి వాతావరణం ఎంతలా ఉందంటే, మొత్తం మైదానం నిశ్శబ్దంగా ఉండిపోయింది. మ్యాచ్ సమయం ముగిసే వరకు మ్యాచ్ 2-2తో సమంగానే కొనసాగింది. అదనపు సమయం తర్వాత, 93వ నిమిషంలో ఎంజో ఫెర్నాండెజ్ అర్జెంటీనా తరఫున మ్యాచ్‌లో మూడో, నిర్ణయాత్మక గోల్‌ను సాధించాడు. అర్జెంటీనా డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఫీఫా ప్రపంచ కప్ 2026లోకి అడుగుపెడుతోంది. మెస్సీ జట్టు ఇప్పుడు వరుసగా రెండో టైటిల్, మొత్తంగా నాలుగో టైటిల్‌ను కైవసం చేసుకోవడానికి కేవలం మూడు విజయాల దూరంలో ఉంది. క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన ఏడో జట్టుగా అర్జెంటీనా నిలిచింది. అంతకుముందు, ఫ్రాన్స్, మొరాకో, స్పెయిన్, బెల్జియం, ఇంగ్లాండ్, నార్వే ఇప్పటికే చివరి ఎనిమిది జట్లలో తమ స్థానాలను సురక్షితం చేసుకున్నాయి. క్వార్టర్ ఫైనల్స్‌లో అర్జెంటీనా ఇప్పుడు స్విట్జర్లాండ్, కొలంబియా మధ్య జరిగే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ విజేతతో తలపడుతుంది. ఈ మ్యాచ్ సందర్భంగా, లియోనెల్ మెస్సీ ఒక తప్పు చేశాడు. నిజానికి, అంత కీలకమైన మ్యాచ్‌లో మెస్సీ పెనాల్టీని గోల్‌గా మార్చడంలో విఫలమయ్యాడు. 15వ నిమిషంలో ఈజిప్ట్ 1-0 ఆధిక్యం సాధించగా, 19వ నిమిషంలో అర్జెంటీనాకు పెనాల్టీ లభించింది. అయితే, మెస్సీ ఆ పెనాల్టీని మిస్ చేశాడు. ఆస్ట్రియాతో జరిగిన మ్యాచ్‌లో కూడా మెస్సీ ఒక పెనాల్టీని మిస్ అయ్యాడు. ఈజిప్ట్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా అదే జరిగినప్పుడు, స్టేడియం మొత్తం నిశ్శబ్దమైపోయింది. ప్రతి ఒక్కరూ, "ఓరి దేవుడా, మెస్సీ! నువ్వేం చేశావు?" అని ఆశ్చర్యపోయారు. ఆరు ప్రపంచ కప్ టోర్నమెంట్లలో మెస్సీ పెనాల్టీని గోల్‌గా మార్చడంలో విఫలమవడం ఇది నాలుగోసారి. లియోనెల్ మెస్సీ 2006లో తన ప్రపంచ కప్ అరంగేట్రం చేసాడు. అతను 2026లో తన ఆరో ప్రపంచ కప్‌లో ఆడుతున్నాడు. గత 20 ఏళ్లలో మెస్సీ పెనాల్టీని స్కోర్ చేయడంలో విఫలమవడం ఇది నాలుగవసారి. అతను ఆరు ప్రపంచ కప్‌లలో నాలుగు పెనాల్టీలను మిస్ అయ్యాడు. ప్రపంచ కప్‌లలో అత్యధిక గోల్స్ చేసిన రికార్డు మెస్సీ పేరిట ఉన్నప్పటికీ, నాలుగు పెనాల్టీలను మిస్ అయిన రికార్డు అతని కెరీర్‌పై చెరగని మచ్చగా కూడా గుర్తుండిపోతుంది.

## టాప్ 10 నుంచి సూర్యకుమార్ ఔట్



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ విడుదల చేసింది. లేటెస్ట్ ర్యాకింగ్స్?లో టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్? టాప్?లోనే కొనసాగుతుండగా, మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ( 687 రేటింగ్స్?) టాప్ 10 నుంచి ఔట్ అయ్యాడు. అతడు తాజా ర్యాకింగ్స్?లో 5 స్థానాలు కోల్పోయి 13వ ర్యాంక్?కు దిగజారాడు. ఇక ప్రస్తుతం భారత్?తో జరుగుతున్న టీ20 సిరీస్?లో అదరగొడుతున్న ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జాకప్ బెతెల్ ఏకంగా ఏడు స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 10లోకి ఎంటర్ అయ్యాడు. ప్రస్తుతం అతడు ఎనిమిదో ప్లేస్?లో ఉన్నాడు. అయితే ఈ ఏడాది మార్చిలో జరిగిన టీ20 వరల్డ్?కప్ ఫైనల్? తర్వాత సూర్య టీ20 మ్యాచ్?ల్లో బరిలోకి దిగలేదు. దీంతో ర్యాంక్ పడిపోవడం సహజమే! ఏప్రిల్, మే నెలల్లో ఐపీఎల్? ఆడాడు. అయితే అందులో విఫలం కావడంతో సూర్య టీమ్‌ఇండియాలో చోటు కోల్పోయాడు. అతడిని గత నెలలో జరిగిన ఐర్లాండ్ పర్యటన, ప్రస్తుతం ఇంగ్లాండ్ సిరీస్?కు ఎంపిక చేయలేదు. అలాగే ఇదే నెలలో జింబాబ్వేతో ఆడనున్న సిరీస్?కు కూడా సూర్య ఎంపిక కాలేదు. దీంతో ముమ్ముందు సూర్య ర్యాంక్ మరింత పడిపోయే ఛాన్స్ ఉంటుంది!

Edited, Published and Owned by Lakshmi Narayana.B and printed at Dohil Publications. #B 28/07, R.G.K. Apartments, All India Radio Station Lane, Bellary Road, Kurnool - 518003.A.P.And Published from # B 28/07, R.G.K. Apartments. All India Radio Station Line Bellary Road, Kurnool - 518 003. A.P. Editor Lakshmi Narayana. B Reg. No. APTEL/2013/51636. Email.telugudailyudayam.gmail.com, dohilpublications@gmail.com, Web:www.metroudayam.com, Cell: +91-916-000-3999, +91-916-000-4999, +91-916-000-5999.